జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 16 సంచిక 48 విశాఖపట్నం మంగళవారం 10 అక్టోబరు 2023 8 పేజీలు వెల : 5.00

# అక్టోబర్ 25 నుంచి బస్సుయాత్ర..

## పార్టీ విస్తృత సమావేశంలో సీఎం జగన్



అమరావతి: అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఏపీలో ఆయా పార్టీలు దూకుడు పెంచాయి. ఇక అధికార పార్టీ వైసీపీ వ్యూహాలు రచిస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలకు పలు సూచనలు చేస్తున్నారు. సోమవారం విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు, ప్రాంతీయ సమన్వయకర్తలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షుల వరకు 8 వేల మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో 175కి 175 స్థానాల్లో విజయమే లక్ష్యంగా వైసీపీ శ్రేణులు కష్టపడాలని అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి పథకాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం, అలాగే వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ కార్యాచరణను ముందుకు తీసుకెళ్లడంపై ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని, మేనిఫెస్టోను ఇంత పక్కాగా అమలు చేసిన పార్టీ దేశంలోనే లేదన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న ఏకైక పార్టీ వైసీపీ మాత్రమేనని సీఎం అన్నారు. (మిగతా 2లో..)

# ఐదు రాష్ట్రాలకు మోగిన ఎన్నికల నగారా

## తెలంగాణతో పాటు ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన సిఇసి

## తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మిజోరాంలో ఒకే దశలో పోలింగ్



న్యూఢిల్లీ బ్యూరో : దేశంలో మరోసారి ఎన్నికల సందడి మొదలైంది. తెలంగాణ సహా ఐదు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు నవంబరు 30న జరగనున్నాయి. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ మేరకు సోమవారం నాడిక్కడ ఆకాశవాణి భవన్‌లోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ, రాజస్థాన్, మిజోరాం, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్ వివరాలను సిఇసి చీఫ్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. తెలంగాణ, రాజస్థాన్, మిజోరాం, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఎన్నికలు ఒకే దశలో జరగనున్నాయని, చత్తీస్‌గఢ్‌లో రెండు దశల్లో జరగనున్నాయని తెలిపారు. ఐదు రాష్ట్రాల్లో డిసెంబరు 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. 'ఎన్నికల కోసం ఆరు నెలలుగా కసరత్తు చేస్తున్నాం. వివిధ రాజకీయ పార్టీల నుంచి అభిప్రాయాలు సేకరించాం. ఐదు రాష్ట్రాల అధికారులు, పార్టీల నేతలతో చర్చలు జరిపాం. ఐదు రాష్ట్రాల్లో మొత్తం 679 అసెంబ్లీ స్థానాలకు గాను ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఐదు రాష్ట్రాల్లో 60 లక్షల మంది తొలిసారి ఓటు హక్కు పొందారు. అన్ని రాష్ట్రాల్లో మహిళా ఓటర్ల సంఖ్య పెరిగింది. ఐదు రాష్ట్రాల్లో 1.77 లక్షల పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశాం. 16.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అందులో 8.2 కోట్ల పురుషులు, 7.8 కోట్ల మహిళలు ఉన్నారు. 20,59,539 ఓట్లు తొలగించాం. 57,89,227 కొత్త ఓటర్లు జత చేశాం. 18.37 లక్షల మంది 18–19 ఏళ్ల వయసు గల ఓటర్లను జత చేశాం. మిజోరం, చత్తీస్‌గఢ్‌లో మహిళా ఓటర్ల సంఖ్య అధికంగా ఉంది. ఈ ఎన్నికల్లో వృద్ధులకు ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం కల్పించాం. ఐదు రాష్ట్రాల్లో తక్షణమే సోమవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది' అని రాజీవ్ కుమార్ వెల్లడించారు. (మిగతా 2లో..)

## బీజేపీ తొలి జాబితాలో ఏడుగురు ఎంపీలకు చోటు



న్యూఢిల్లీ : అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ పార్టీలు ప్రచార వ్యూహాలకు పదును పెట్టడం, అభ్యర్థుల ఎంపిక కసరత్తును వేగవంతం చేస్తున్నాయి. ఇక రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ సోమవారం అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. 41 మంది అభ్యర్థులతో కూడిన ఈ జాబితాలో ఏడుగురు ఎంపీలకు చోటు కల్పించారు. అయితే ఈ జాబితాలో మాజీ సీఎం వసుంధర రాజే అనుయాయుల పేర్లు కనిపించలేదు. ఇక జాబితాలో ఎంపీలు రాజ్యవర్ధన్ రాథోడ్, దియా కుమార్, బాబా బాలకాంత్, నరేంద్ర కుమార్, భగీరథ్ చౌధరి, కిరోడి లాల్ మీనా, దేవిజ్ పటేల్‌ల పేర్లున్నాయి. విజయరాజె సింధియా అనుయాయులుగా పేరొందిన ఎమ్మెల్యే నర్పత్ సింగ్ రాజ్వీ, రాజ్‌పాల్ సింగ్ షెకావత్‌లకు తొలి జాబితాలో స్థానం లభించలేదు. రాజస్థాన్‌లో నవంబర్ 23న పోలింగ్ జరగనుండగా డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

## దేశంలో కులగణనకు సీడబ్ల్యూ ఏకగ్రీవ మద్దతు: రాహుల్




న్యూఢిల్లీ: దేశంలో కులగణనకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. సీడబ్ల్యూసీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అధికారికంగా ప్రకటించారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టడమనేది ప్రగతిశీలక, శక్తివంతమైన అడుగుగా ఆయన అభివర్ణించారు. ఇది కీలకమైన ముందడుగుగా ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ ముఖ్యమంత్రులు సైతం బలంగా విశ్వసిస్తున్నారని చెప్పారు. ఖర్గే అధ్యక్షతన ఏఐసీసీ కార్యాలయంలో సోమవారంనాడు జరిగిన సీడబ్ల్యూసీ సమావేశానంతరం రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ, నాలుగు రాష్ట్రాల్లోని తమ (కాంగ్రెస్) ముఖ్యమంత్రులు కులగణను కీలకంగా తీసుకుని దీనిపై తగు చర్యలు తీసుకుంటారని చెప్పారు.

కులాల సర్వేకు సిద్ధంగాలేని మోదీ..

దేశవ్యాప్తంగా కులాల వారీ సర్వేను మోదీ నిర్వహించకపోవడాన్ని రాహుల్ తప్పుపట్టారు.

## ఎసిబి కోర్టులో చంద్రబాబుకు దక్కని ఊరట



విజయవాడ : టీడీపీ అధినేత చంద్రబాబుకు విజయవాడ ఏసీబీ కోర్టులో నిరాశ ఎదురయింది. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఆయన పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌ను కోర్టు కొట్టేసింది. అదేవిధంగా సీఐడీ దాఖలు చేసిన కస్టడీ పొడిగింపు పిటిషన్‌ను కూడా కోర్టు డిస్మిస్ చేసింది. ప్రస్తుతం చంద్రబాబుపై దాఖలైన పీటీ వారెంట్లపై ఏసీబీ కోర్టులో విచారణ ప్రారంభమైంది. మరోవైపు స్కిల్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఎలాంటి తీర్పు వెలువడనుందో అనే ఉత్కంఠ నెలకొంది.

## చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా



అమరావతి ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు మంగళవారానికి వాయిదా వేసింది. ఇవాళ చంద్రబాబు తరపు తరపు న్యాయవాది హరీష్ సాల్వే వాదనలు విన్పించారు. ఈ కేసులో అందరికీ బెయిల్ వచ్చిందని కోర్టుకు సాల్వే తెలిపారు. ఈ విధంగా అరెస్టులు చేయడం చట్ట విరుద్ధమని చెప్పారు. ఈ సందర్భంగా, ఈ కేసులో మీ క్లయింట్‌కు 17ఏ వర్తిస్తుందనడానికి ఆధారాలు కనిస్తున్నాయని జస్టిస్ అనిరుద్ధ బోస్ అన్నారు. దీనికి సమాధానంగా... ధర్మాసనం పరిశీలన వాస్తవమేనని సాల్వే చెప్పారు. ప్రతీకార చర్యలకు పాల్పడిన సందర్భాలు ఉన్నందువల్లే... ఈ చట్టానికి సవరణలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. 17ఏ ప్రకారం దేనికైనా పోలీసులు అనుమతులు పొందాల్సిందేనని చెప్పారు. మరోవైపు ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గీ రేపు వాదనలు వినిపించనున్నారు.

# ముక్కంటి క్షేత్ర మాస్టర్ ప్లాన్ కు త్వరలో మోక్షం



తిరుపతి : సుప్రసిద్ధ రాహుకేతు క్షేత్రం శ్రీ కాళహస్తి దేవస్థానం ఆరేళ్ళ క్రితం చేపట్టిన మాస్టర్ ప్లాన్ కు త్వరలో మోక్షం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రూ 300 కోట్ల వ్యయం తో రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలుకు భూసేకరణ దశలో చోట చేసుకున్న న్యాయ పరమైన చిక్కులే ఆటంకంగా మారింది. అటు శాసన సభ్యుడు , ఇటు దేవస్థానం సంయుక్తంగా చేస్తున్న కృషి ఫలించి మూడు దశల్లో మాస్టర్ ప్లాన్ అమలు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. అన్నీ అనుకున్నట్టు జరిగితే మరో నెలరోజుల్లోనే శ్రీకాళహస్తి మాస్టర్ ప్లాన్ పనులు మొదలయ్యే అవకాశాలు న్నాయని ఉన్నతాధికారులు చెబుతున్నారు. దక్షిణ కాశీ గా పేరొందిన శ్రీ కాళహస్తీశ్వర క్షేత్రానికి ప్రతిరోజూ సగటున 30 వేల మంది, ప్రత్యేక దినాలలో రోజుకు సగటున 40 వేల మంది చొప్పున భక్తులు వాయులింగేశ్వరుని దర్శనానికి వస్తుంటారు. పెరుగుతున్న భక్తుల రద్దీకి తగిన విధంగా ఆలయ ప్రాంగణాన్ని, పరిసర ప్రాంతాలను విస్తరింప చేయడం తో పాటు అనుబంధ క్షేత్రాలను అభివృద్ధి చేయడానికి ఆరేళ్ళ క్రితం మాస్టర్ ప్లాన్ రూపకల్పన జరిగింది. దాదాపు రూ 100 కోట్లు వెచ్చించి భూసేకరణ చేపట్టినా నిర్మాణం పనులు చేయకపోవడం తో ప్లాన్ మూలన పడింది. ఇందుకు భూసేకరణ సందర్భంగా ఏర్పడిన న్యాయపరమైన చిక్కులు కూడా ప్లాన్ అమలుకు మౌలిక ఆటంకంగా తయారైంది. ఆయాకాలాల్లో అధికారులు,ప్రజాప్రతినిధులు ప్రయత్నించినా ప్లాన్ ముందుకు సాగలేదు. ఫలితంగా గత ఆరేళ్లుగా శ్రీకాళహస్తి మాస్టర్ ప్లాన్ అమలు కదిలీ కదలని స్థితికి చేరుకుంది. ఈ నేపథ్యంలో తాజాగా మళ్ళీ మాస్టర్ ప్లాన్ అమలు కు సన్నాహాలు మొదలయ్యాయి. ప్రస్తుత శాసన సభ్యుడు,బియ్యపు మధుసూదన రెడ్డి చొరవతో దేవస్థాన పాలకమండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు అధ్వర్యం లో మూలన పడిన మాస్టర్ ప్లాన్ అమలుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. ముందుగా మధుసూదన రెడ్డి ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని కలిసి ఆయనకు మాస్టర్ ప్లాన్ గురించి వివరించి అనుమతి తీసుకున్నారు. ద్రోణ అనే కన్సల్టెన్సీ సంస్థ తయారు చేసిన మాస్టర్ ప్లాన్ పనులను మూడు దశల్లో అమలు చేయడానికి వీలుగా రూపొందించిన ప్రతిపాదనలను అధికారులు ప్రభుత్వ ఆమోదం కోసం పంపించారు, ప్రతిపాదనలలోని వివరాల ప్రకారం మొదటి దశలో రెండు బారీ భవన నిర్మాణాలను చేపట్టేలా నిర్ణయం తీసుకున్నారు.

(మిగతా 2లో..)



## సెయింట్ ఆన్స్ కాలేజ్ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు సర్వేయింగ్ పై వర్క్‌షాపు



చీరాల, అక్టోబర్ 09, ప్రజాపాలన : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో, సివిల్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు, సర్వేయింగ్ పై ఏడురోజుల వర్క్ షాపును ప్రారంభించినట్లు, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి. రమణ మూర్తి తెలిపారు. బిటెక్ సివిల్ఇంజినీరింగ్ 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు సర్వేయింగ్ పై, యునిక్ సర్వే సొల్యూషన్స్, విజయ వాడ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, ఏడు రోజుల వర్క్ షాపును సోమవారం ప్రారంభించినట్లు, కళాశాల ప్రధానఅధ్యాపకులు డాక్టర్ మొయి ద వేణుగోపాలరావు తెలిపారు. ఈ సందర్భంగా సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి సిహెచ్.పవన్ కుమార్ మాట్లాడుతూ, ఆధునిక సమాజ అవ సరాలకు తగ్గట్లుగా, విద్యార్థు లు తమ నైపుణ్యాలను పెంపొందించుకొని, తద్వారా ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. యునిక్ సర్వే సొల్యూషన్స్ ప్రతినిధి టి. ప్రైమ్ బాబు మాట్లాడుతూ, సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు సర్వేయింగ్ ని అవగాహన చేసుకొని, టోటల్ స్టేషన్ ద్వారా సర్వే చేసి, రివిట్ సాఫ్ట్ వేర్ ద్వారా వాటిని ఆచరణలో పెట్టినట్లైతే, అద్భుతమైన ఫలితాలను రాబట్టవచ్చున్నారు. ఆధునిక సమాజ సాంకేతిక అవసరాలను బట్టి అంశాలను,వ్యూహాలను అమలుపరిచినట్లైతే, పరిశ్రమలలో గణనీయమైన అభివృద్ధి సాధించవచ్చున్నారు. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు, టోటల్ స్టేషన్, రివిట్ సాఫ్ట్ వేర్ పై అవగాహన కల్పించి, ప్రాక్టికల్స్ ను నిర్వహించి, వారికి తగిన సూచన లను, సలహాలను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగ అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశంలో కులగణనకు సీడబ్ల్యూ ఏకగ్రీవ మద్దతు: రాహుల్

(మొదటి పేజీ తరువాయి)

తప్పుదారి పట్టించే వ్యూహాలతో కులాల సర్వే నిర్వహణకు మోదీ గండికొడుతున్నారని అన్నారు. "కులగణనకు ఆయన (మోదీ) సిద్ధంగా లేరు. మాకున్న నలుగురు ముఖ్యమంత్రులలో ముగ్గురు ఓబీసీలు ఉన్నారు. 10 మంది బీజేపీ ఎంపీల్లో ఒక్కరే ఓబీసీ క్యాటగిరీకి చెందిన వారున్నారు. ఓబీసీల నుంచి బీజేపీ సీఎంలు ఎందరు ఉన్నారు? ఓబీసీలకు మోదీ చేసిందేమీ లేదు. ప్రధానమైన సమస్యల నుంచి వారి దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు" అని రాహుల్ అన్నారు.

"కుల సర్వే నుంచి దృష్టి మళ్లించడమే మోదీ లక్ష్యం. రాబోయే రోజుల్లో మరింతగా దృష్టిమళ్లించే ప్రయత్నం జరుగుతుంది. ఇదేమీ (కులగణన) రాజకీయ నిర్ణయం కాదు. న్యాయ ఆధారిత నిర్ణయం" అని రాహుల్ స్పష్టం చేశారు. సీడబ్ల్యూసీ సమావేశంలో ఖర్గేతో పాటు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## ముక్కంటి క్షేత్ర మాస్టర్ ప్లాన్ కు త్వరలో మోక్షం

(మొదటి పేజీ తరువాయి)

గాలిగోపురం నుంచి జల వినాయకుడి ఆలయం వరకు రెండతస్తుల క్యూ కాంప్లెక్స్ తరహా నిర్మాణం, , అక్కడి నుంచి 4వ నెంబర్ గేటు వరకు ఆలయం చుట్టూ విస్తరించే విధమైన నిర్మాణం పనులు,, సర్పదోష మండపాలు, దూర్జటి కళా మండపం మొదలైన నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రెండోదశలో స్వర్ణ ముఖి ప్రక్షాళన స్నాన ఘట్టాలు, మూడోదశలో భరద్వాజ తీర్థం, అతిథి గ్రహాల నిర్మాణపనులు చేపట్టాలనుకుంటున్నారు. ఒకటో నెంబర్ గేట్ నుంచి నాలుగో నెంబర్ గేటు వరకు 500 మీటర్ల పొడవుతో రెండు భారీ భవన నిర్మాణాలు చేపట్టనుంది. మొదటి భవనంలో రెండు అంతస్తులతో 330 మీటర్ల పొడవుతో రెండు వైపులా గాలి వెలుతురు ఉండేలా ఓపెన్ క్యూ కాంప్లెక్స్ లు, కారు, బైక్ పార్కింగ్ ప్రాంతాలు ఉండేలా నిర్మాణాలు జరగబోతున్నాయి. ఉచిత దర్శనానికి వచ్చే భక్తులతో పాటు వివిధ దర్శన టికెట్లు తీసుకున్న భక్తులు దాదాపు 15 వేల మంది వరకు మూడు గంటల సమయంలో స్వామి అమ్మవారిని దర్శించుకునేలా క్యూ కాంప్లెక్స్ నిర్మించనున్నారు. ఇక రెండోభవనం నిర్మాణంలో మూడో నెంబర్ గేట్ నుంచి నాలుగో నెంబర్ గేట్ వరకు 170 మీటర్ల పొడవుతో రెండంతస్తుల భవనం నిర్మాణం జరగబోతోంది. మొదటి అంతస్తు మల్టీపర్పస్ గా వినియోగించుకునేందుకు ఓపెన్ హాల్ నిర్మాణంగా ఉంటుంది. మహాశివరాత్రి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేలా మిగతా రోజుల్లో రాహు కేతు పూజలు పాల్గొనే భక్తులు వేచి ఉండే వెయిటింగ్ హాల్ గా వినియోగించుకునేందుకు వీలుగా రూపకల్పన చేశారు. రాహుకేతు పూజలు జరుపుకునే మండపాల నిర్మాణాలు, వీఐపీలు వివిఐపి భక్తులు నేరుగా నాలుగో నెంబర్ గేట్ నుంచి వెళ్లి దర్శనం చేసుకునేలా క్యూ లైన్ ఏర్పాటు కోసం నిర్మిస్తారని తెలుస్తోంది. తరువాత దశల్లో స్వర్ణముఖి నది ప్రక్షాళన, స్నాన ఘట్టాలు, భరద్వాజ తీర్థం బ్యూటిఫికేషన్ లాంటి పనులతో మాస్టర్ ప్లాన్ పనులు పూర్తి అవుతాయని తెలుస్తున్నది. మరోవైపు కొన్ని చోట్ల ఆటంకం గా ఉన్న న్యాయపరమైన చిక్కుల విషయం లో కూడా మధుసూదన్ రెడ్డి చొరవ తీసుకుని సంబంధిత వ్యక్తులతో మాట్లాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి, ప్రస్తుతానికి ప్రభుత్వం వైపు నుంచి కూడా సానుకూలత ఉన్నందున, అన్నీ అనుకున్నట్టు జరిగితే మరో నెల రోజుల్లోనే మాస్టర్ ప్లాన్ పనులు మొదలు అవుతాయని, మరో రెండు మూడేళ్ళలో శ్రీకాళహస్తి క్షేత్రం రూపు రేఖలు మారిపోతాయని అధికారులు భావిస్తున్నారు.

## బహుజన సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా ప్రథమ వార్షికోత్సవ వేడుకలు






నందిగామ అక్టోబర్ 9 ప్రజా పాలన ప్రతినిధి బహుజ న సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా ప్రథమ వార్షికో త్సవ వే డుకలు పట్టణంలోని ఓసి క్లబ్ నందు ఘనంగా జిల్లా అధ్యక్షులు ప్రత్తిపాటి సూర్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి విశ్రాంత ఎం. ఈ. ఓ కె జెడ్ ఎన్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈకా ర్యక్ర మంలో ముఖ్య అతిదులుగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజు, స్నే హ క్లబ్ నేష నల్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లూరి రజనీ కాంత్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పుష్పరా జు మాట్లాడుతూ. బహుజన మహా పురుషులైన మ హాత్మా జ్యోతి రావు ఫూలే, సాహు మహారాజ్, డా. బి ఆర్ అంబేద్కర్, మాన్యశ్రీ కాన్షిరాం లు విద్య కు ఎక్కు వ ప్రాధాన్యత ఇచ్చారని,సమాజంలో వివక్షతకు గురై న ఎస్ సి,బీసీ, ఎస్ టీ, మైనారిటీ వర్గాలకు విద్యనం దించేందుకు, వారికీ అనేక హక్కులు కల్పించేందుకు వారి జీవితాలను త్యాగం చేసి, అనేకపోరాటాలు చేసారని, వారి త్యాగాల ఫలితంగానే ఎస్సీ ఎస్టీ, బిసి మైనారిటీ వర్గాలు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అను భవిస్తున్నారని తెలిపారు. భారత దేశం లో నిరంతరం దోపిడీ కి, దౌర్జన్యాలకు గురిఅవుతున్న మెజారిటీ ప్ర జలైన ఎస్ సి, ఎస్ టీ,బీ సి, మైనారిటీ లు రాజ్యాధికా రం సాధించినప్పుడే వారి సమస్యలు పరిష్కారం అ వుతాయని వారు ఆశించారని, అలాగే, కులం లేని, వ ర్గాలు లేని, అసమానతలు లేని సమ సమాజం భార తదేశం లో ఏర్పడాలన్నదే వారి ఆశయమని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. తాళ్లూరి రజనీకాంత్ మాట్లాడుతూ డా. అం బేద్కర్ గారు "పే బ్యాక్ టు సొసైటీ "సమాజం లో అ భివృద్ధి చెందిన వారు తమ సమాజం లో వెనుక బడి న వారిని అభివృద్ధి పథంలో నడిపించేందుకు, వారిని చైతన్యవంతులను చేసేందుకు సహకారం అందించా లని, పేద విద్యార్థుల కు తమ సహాయ సహకారాలు అందించాలని మహా పురుషులందరు విద్య కు ప్రా ధాన్యత ఇచ్చారని అయన గుర్తు చేశారు. అలాగే, వి విధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బహుజన సే వా సమితి సభ్యులనుఅభినందించారుఈకార్యక్రమం లో బహుజన సేవా సమితి సభ్యులు కంచికచర్ల, నం దిగామ, వీరులపాడు, చందర్లపాడు, విజయవాడ మండల విద్యాధికారులు బాణావత్ బాలాజీ, మల్ల వరపు పద్మ,శ్రీ గోరికపూడి పాల్ కెనడి, గొర్రెపాటి శ్యాం బాబు, అజ్మీరు, సూరిబాబు, నల్లమోతు, సువర్ణ కు మారి లను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమం లో కోట దేవదాస్, జాన్ విక్టర్ బాబూజీ, షేక్ ఖాజా మొహిద్దీన్, కోట రవీంద్ర,మన్నం ఏసుదాస్, పెసమల్లి శేఖర్ రావు,పిల్లి జయరాజు,కన్నె గంటి సజ్జనరా వు, కొమ్ముకూరి ప్రభుదాస్, సోయనరాజు,బీఎస్పీ నాయ కులు శామ్యూల్ కుమార్, దాసరి కృష్ణ లు పాల్గొని ప్రసంగించారు.

## సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష




చీరాల, అక్టోబర్ 09, ప్రజాపాలన : సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ యే లక్ష్యంగా,జగనన్న ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమం, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్ ల పర్యవేక్షణలో, అత్యద్భుతంగా చీరాలలో అమలవుతుందని, వ్యవసా య సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. చీరాల మండలం ఈపూరుపాలెం రెండవ సచివాలయం పరిధిలో జరిగిన, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. 300మందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య సురక్ష స్టాల్స్ ను పరిశీలించి, పేదవాడికి రూపాయి ఖర్చు లేకుండా, మెరుగైన వైద్యం అందించడమే ధ్యేయంగా, ప్రారంభించిన ఆరోగ్య సుర క్ష వైద్య సేవలను, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఎంపీ డీఓ నేతాజీ, వైసీపీ నేతలు కావూరి రమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ బిట్రా శ్రీనివాసరావు లు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నేతాజీ, చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ బిట్రా శ్రీనివాసరావు, నాదెండ్ల కోటేశ్వరరావు, బుర్ల మురళి, మస్తాన్, బండారు జ్వాల, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికీ నివేశన స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదు



చీరాల, అక్టోబర్ 09, ప్రజాపాలన : అర్హులైన అందరికీ నివేశన స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదని,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్య దర్శి బత్తుల శామ్యూల్ స్పష్టం చేశారు. చీరాల నియోజకవర్గ పరిధిలోని వాడరేవు పంచాయతీ చిన్నబరప, పెద్దబరపలోని భవన నిర్మాణ కార్మి కులు,మత్స్య కార్మికులు, గత 30 సంవత్సరముల నుండి, నివసిస్తున్నారని, వారంతా నిరుపేదలు, బీసీలని, వారికి సొంత ఇల్లు లేక, స్థలాలు లేక అద్దె ఇళ్లల్లో ఉంటూ, అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై చీరాల ఏఐటియుసి వారు స్పందించి, చీరాల ఎఐటియుసి కమిటీ, సిపిఐ నాయకత్వం బాధితులందరికీ, పూర్తి మద్దతు తెలియజేస్తూ, న్యాయం జరిగే వరకు కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఈ మేరకు నిరుపేదలైన, అర్హులైన వారందరికీ నివేశన స్థలాలు ఇవ్వాలని, వారి ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయంకు చేరుకుని, అర్హులైన ప్రతి ఒక్కరికి నివేశనస్థలాలు అందజేసి, న్యాయం జరిగేలా చూడాల ని నినాదాలు చేశారు. అనంతరం చీరాల తహసీల్దార్ ప్రభాకరరావుకి అర్జీలను అందజేశారు. వెంటనే స్పందించిన తహసిల్దార్, ఉన్నతాధికారు ల దృష్టికి తీసుకు వెళ్లి, త్వరితగతిన న్యాయం జరిగేలా చూస్తానని హామీఇచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లాప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్, ఎఐటియుసి చీరాల నియోజకవర్గ అధ్యక్షులు అచ్యుతుని బాబూరావు, కార్యదర్శి బాసి పైడయ్య, సిపిఐ చీరాల పట్టణ కార్యదర్శి సైకం రాజశేఖర్, సీనియర్ నాయకులు మేడా వెంకటరావు, పొదిలి శ్రీమన్నారాయణ, దుర్గాప్రసాదు, గిరి, కెపి పాల్, బిసి ఫెడరేషన్ నాయ కులు ఊటుకూరి వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ సంఘ బాధ్యులు సిహెచ్ ప్రకాష్, సూరాడ శాంతి, నాగలక్ష్మి, పిక్కిదుర్గ, ఓసిపల్లి రూతమ్మ, సిరి పల్లి జయమణి, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయవాడకు భారీగా తరలి వెళ్ళిన చీరాల వైసిపి నేతలు



చీరాల, అక్టోబర్ 09, ప్రజాపాలన : వైయస్సార్ సిపి అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో, విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో జరుగుతున్న వైఎస్సార్ సీపీ ప్రతినిధుల విస్తృతస్థాయి సమావేశానికి, వైఎస్ఆర్సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ నాయకత్వంలో, భారీ సంఖ్యలో చీరాల వైసిపి నేతలు విజయవాడ తరలి వెళ్లారు. చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కరణం వెంకటేష్ తో పాటు, చీరాల నియోజకవర్గంలోని డైరెక్టర్లు, మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు, సర్పంచ్లు, జేసీఎస్ మండల ఇంచార్జీలు, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు, ఎస్టీ సెల్ అధ్య క్షులు, జిల్లా జనరల్ సెక్రటరీ, జిల్లా సెక్ర టరీ, తదితర ముఖ్య నాయకులు విజయవాడ తరలి వెళ్లి,సదస్సుకు హాజరయ్యారు.

## అక్టోబర్ 25 నుంచి బస్సుయాత్ర..

(మొదటి పేజీ తరువాయి)

పేదల గురించి ఆలోచించిన పార్టీ వైసీపీ మాత్రమేనని, పేదలకు అండగా నిలిచామని అన్నారు. పేదలను ప్రభుత్వం అదుకుందని అన్నారు. అలాగే మహిళా సాధికారతకు కృషి చేశామని, మనం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలదేనని సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు మేలు జరగాలని, నవంబర్ 10 వరకు జగనన్న ఆరోగ్య సురక్ష కొనసాగుతుందని పేర్కొన్నారు. ఏ కుటుంబం కూడా అనారోగ్యం బారిన పడకూడదని, పేదవాళ్లను కాపాడుకోవాలన్నదే ఆరోగ్య సురక్ష లక్ష్యమన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షతో కోటీ 60 లక్షల ఇళ్లను కవర్ చేస్తున్నామని, 5 దశల్లో జగనన్న ఆరోగ్య సురక్షఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో 15వేల హెల్త్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నామని, రోగి పూర్తిగా కోలుకునే వరకూ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే అక్టోబర్ 25 నుంచి డిసెంబర్ 31వరకు బస్సుయాత్ర చేపట్టనున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యేలు, సీనియర్ నేతల ఆధ్వర్యంలో ఈ బస్సు యాత్ర కొనసాగుతుందని అన్నారు. మూడు ప్రాంతాల్లో బస్సుయాత్ర నిర్వహిస్తామని, బస్సు యాత్ర బృందంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నేతలుంటారని, రోజు మూడు చొప్పున సమావేశాలు జరుగుతాయన్నారు.

## ఐదు రాష్ట్రాలకు మోగిన ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

**తెలంగాణ ఎన్నికల షెడ్యూల్**

తెలంగాణలో 119 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో నవంబరు 30న ఎన్నికలు జరగనున్నాయి. నోటిఫికేషన్ నవంబరు 3న విడుదల కానుంది. నామినేషన్లకు గడువు నవంబరు 10 వరకు ఉంది. నామినేషన్ల పరిశీలన నవంబరు 13న జరగనుంది. ఉపసంహరణ గడువుగా నవంబరు 15 విధించారు. నవంబరు 30న పోలింగ్ జరగనుంది. ఓట్ల లెక్కింపు డిసెంబరు 3న జరగనుంది. అదే రోజు ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

తెలంగాణలో 3,17,17,389 మంది ఓటర్లు ఉన్నారు. 1.58 కోట్ల పురుషులు, 1.58 కోట్ల మహిళలు ఉన్నారు. వికలాంగులు 5,06,493 మంది, థర్డ్ జండర్ 2,557 మంది, సీనియర్ సిటిజన్స్ 4,43,943 మంది ఉన్నారు. 3,35,043 మంది ఓటర్లు 18-19 ఏళ్ల వయసు గలవారు. 17,01,087 మంది కొత్త ఓటర్లు. 6,10,694 ఓట్లు తొలగించారు. తెలంగాణలో జెండర్ రేషియో 998 ఉంది. 35,356 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. పట్టణ ప్రాంతాల్లో 14,464 పోలింగ్ స్టేషన్లు కాగా, గ్రామీణ ప్రాంతాల్లో 20,892 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. 119 అసెంబ్లీ స్థానాల్లో 88 జనరల్ కేటగిరి కాగా, 19 ఎస్‌సి, 12 ఎస్‌టి రిజర్వుడు స్థానాలు ఉన్నాయి. 2018 డిసెంబరు 7న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. రాష్ట్ర అసెంబ్లీ ప్రస్తుత పదవీకాలం 2024 జనవరి 16న ముగియనున్నది.

ఎన్నికల ప్రక్రియ తేదీ
నోటిఫికేషన్ నవంబరు 3 (శుక్రవారం)
నామినేషన్ల దాఖలకు గడువు నవంబరు 10 (శుక్రవారం)
నామినేషన్ల పరిశీలన నవంబరు 13 (సోమవారం)
ఉపసంహరణకు గడువు నవంబరు 15 (బుధవారం)
పోలింగ్ నవంబరు 30 (గురువారం)
ఓట్ల లెక్కింపు డిసెంబరు 3 (ఆదివారం)

రాజస్థాన్‌లో నవంబరు 23న ఎన్నికలు

200 సీట్లున్న రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఒకే దశలో నవంబరు 23న జరగనున్నాయి. రాజస్థాన్‌లో 5,25,38,655 మంది ఓటర్లు ఉన్నారు. 2.73 కోట్ల పురుషులు, 2.52 కోట్ల మహిళలు ఉన్నారు. 4,15,418 మంది ఓటర్లు 18-19 ఏళ్ల వయసు గలవారు. 10,57,251 మంది కొత్త ఓటర్లు. 3,95,934 ఓట్లు తొలగించారు. మొత్తం 51,756 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 10,415 పట్టణ ప్రాంతాల్లోనూ, 41,341 పోలింగ్ స్టేషన్లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి.

200 అసెంబ్లీ స్థానాల్లో 144 జనరల్ కేటగిరి కాగా, 25 ఎస్‌సి, 43 ఎస్‌టి రిజర్వుడు స్థానాలు ఉన్నాయి. రాజస్థాన్ అసెంబ్లీ గడువు జనవరి 14తో ముగియనుంది.

ఎన్నికల ప్రక్రియ తేదీ
నోటిఫికేషన్ అక్టోబరు 30 (సోమవారం)
నామినేషన్ల దాఖలకు గడువు నవంబరు 6 (సోమవారం)
నామినేషన్ల పరిశీలన నవంబరు 7 (మంగళవారం)
ఉపసంహరణకు గడువు నవంబరు 9 (గురువారం)
పోలింగ్ నవంబరు 23 (గురువారం)
ఓట్ల లెక్కింపు డిసెంబరు 3 (ఆదివారం)

నవంబరు 17న మధ్యప్రదేశ్ ఎన్నికలు

230 సీట్లున్న మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు ఒకే దశలో నవంబరు 17న జరగనున్నాయి. 5,60,60,925 మంది ఓటర్లు ఉన్నారు. 2.88 కోట్ల పురుషులు, 2.72 కోట్ల మహిళలు ఉన్నారు. 7,78,789 మంది ఓటర్లు 18-19 ఏళ్ల వయసు గలవారు. 19,89,508 మంది కొత్త ఓటర్లు. 7,45,211 ఓట్లు తొలగించారు. మొత్తం 64,523 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 16,763 పట్టణ ప్రాంతాల్లోనూ, 47,760 పోలింగ్ స్టేషన్లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి.

230 అసెంబ్లీ స్థానాల్లో 148 జనరల్ కేటగిరి కాగా, 35 ఎస్‌సి, 47 ఎస్‌టి రిజర్వుడు స్థానాలు ఉన్నాయి. మధ్యప్రదేశ్ అసెంబ్లీ గడువు జనవరి 6తో ముగియనుంది.

ఎన్నికల ప్రక్రియ తేదీ
నోటిఫికేషన్ అక్టోబరు 21 (శనివారం)
నామినేషన్ల దాఖలుకు గడువు అక్టోబరు 30 (సోమవారం)
నామినేషన్ల పరిశీలన అక్టోబరు 31 (మంగళవారం)
ఉపసంహరణకు గడువు నవంబరు 2 (గురువారం)
పోలింగ్ నవంబరు 17 (శుక్రవారం)
ఓట్ల లెక్కింపు డిసెంబరు 3 (ఆదివారం)

మిజోరంలో నవంబరు 7న ఎన్నికలు

40 సీట్లున్న మిజోరం అసెంబ్లీ ఎన్నికలు ఒకే దశలో నవంబరు 7న జరగనున్నాయి. 8,51,895 మంది ఓటర్లు ఉన్నారు. 4.13 లక్షల పురుషులు, 4.39 లక్షల మహిళలు ఉన్నారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ఎకనామిక్స్ లెక్చరర్ ను సస్పెండ్ చేయాలి

పత్తికొండ ప్రజాపాలన ప్రతినిధి : స్థానిక ప్రభుత్వ జూనియర్ కలశాలలో ఎకనామిక్స్ అధ్యాపకునిగా గత కొంతకాలం క్రితం నూర్ అహ్మద్ విధులలో బదిలీల్లో భాగంగా పత్తికొండ జూనియర్ కళాశాలకు రావటం జరిగింది. అయితే ఆయన విధుల్లో చేరినప్పటి నుండి నేటి వరకు విధులకు సక్రమంగా హాజరు కావడం లేదు. అలాగే విద్యార్థులకు పాఠాలు సరిగా చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు. పాఠాలు సరిగా చెప్పండి సర్ అని అడిగిన విద్యార్థులపై ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతూ, దురుసుగా వ్యవహరిస్తూ, తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. ఇదే విషయంపై మేము ఆరా తీయగా ఆయన విధులకు ఎందుకు సక్రమంగా హాజరు కావట్లేదని చూడగా ఆయన విధులకు డుమ్మా కొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. మరి ఈయనకు ఉద్యోగం చేయడం కంటే వ్యాపారం చేయటమే ఇష్టం ఎక్కువ ఉన్నట్టుగా ఉంది కాబట్టి ఆయనను వెంటనే సస్పెండ్ చేసి ఆయన స్థానంలో కొత్త అధ్యాపకున్ని నియమించి విద్యార్థుల అభివృద్ధికి సహకరించాలని తమరికి కోరుతున్నాం..

## అన్నా క్యాంటీన్ ద్వారా పేదవారి ఆకలి తీర్చడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 9: పేదవాడి ఆకలి తీర్చడమే ధ్యేయంగా అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. స్థానిక కాకినాడ రోడ్ లోగల ఎన్టీఆర్ స్మారకమందిరం కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం సుదూర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే పేదవారికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ సోమవారం గోకవరం మండలం తిరుమలయపాలెం గ్రామ సర్పంచ్ పురం శెట్టి శివాజీ ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన భోజనాలను నెహ్రూ అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నదానం పంపిణీ చేశారు. ఎన్టీఆర్ ఆశయం ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలని దాన్ని నిజం చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ రద్దు చేసిన ఈ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేందుకు జగ్గంపేటలో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహ వద్ద ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నెహ్రూ, వర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారి శెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు దాపర్తి సీతారామయ్య, దేగల సత్తిబాబు, ఎండి కాజా తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన్లో కాన్సీరామ్ 17వ వర్ధంతి సభ



పాకాల మండలం, అక్టోబర్ 09 (ప్రజాపాలన న్యూస్): పాకాల అంబేద్కర్ భవన్లో కాన్సీరామ్ 17వ వర్ధంతి సభ జరిగింది. ఈ కార్యక్రమంలో భవన అధ్యక్షులు జి ఆంజనేయులు మరియు కార్యదర్శి గణేష పాల్గొన్నారు. అధ్యక్షులు వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం, రాజ్యాధికారం ఏకైక మార్గమని కాన్సిరాం తెలిపారన్నారు. నిజమైన వారసుడు కాన్సిరాం ఆయన అందరిని కలుపుకొని మనకు దశ దిశ చేసినవారన్నారు. కార్యదర్శి గణేష్ గారు మాట్లాడుతూ అంబేద్కర్ గారి నిజమైన వారసుడైన కాన్సిరాముకు ఘన నివాళి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాకాల అంబేద్కర్ భవన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి అధ్వర్యంలో 27వ రోజు భక్త బృందంచే రిలే నిరాహార దీక్షలు



గుడివాడ : టిడిపి నాయకుడు చంద్రబాబు నాయుడుకు కోర్టులో న్యాయం జరిగి బయటికి రావలని కోరుతూ భక్త బృందంచే వెంకటేశ్వరస్వామి గానామృతాన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం 27వ రోజు సామ్రాజం భక్త బృందంచే శ్రీవెంకటేశ్వరస్వామి గానామృతాన్ని అలపించారు. ఈ దీక్షలను టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్మాసిరావు, సర్పంచ్ కాకరాల సురేష్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ పాల్గొన్ని వెంకటేశ్వరరావుస్వామి ప్రతేక పూజలు నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ కలియుగ ప్రత్యేక్ష దైవం వెంకటేశ్వరస్వామి కరుణాకటాక్షలతో తమ నాయకుడు చంద్రబాబు కడిగిన ముత్యంలా జైలు నుండి బయటకు రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి సాయిన పుష్పవతి, నాయకలు మహిళా విభాగం అధ్యక్షా, కార్యదర్శులు యార్లగడ్డ సుధారాణి, గోర్ల శ్రీలక్ష్మి, మదాల సునీత, వేమూరి సుజాత, తుము పద్మజా, కొల్లి రమ్య, పొట్లూరి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఆశాజ్యోతి అంబేద్కర్ వాది కాన్షీరామ్: బిఎస్పి



గుడివాడ : ఓట్లు మావి సీట్లు మీవా? చెల్లదు చెల్లదు అంటూ నినదించి బహుజన సమాజ్ పార్టీను స్థాపించి రాజ్యాధికారాన్ని చేపట్టే అంబేద్కర్ వారసుడు కాన్షీరామ్ అనీ బిఎస్పి జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, జిల్లా ఇన్‌చార్జి బోసు, నియోజకవర్గం ఇన్‌చార్జి దారం కరుణాకర్, నియోజవర్గ అధ్యక్షులు ఎం.మరియబాబులు అన్నారు. కాన్షీరామ్ 17వ వర్ధంతిని బిఎస్పి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక కోతిబోమ్మ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కన్షీరామ్ 17వ వర్ధంతి సందర్బంగా అయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు బాబురావు, గురవయ్య, జయరాజు, మధు, మణిమ్మ, బేనర్జి, భాను, గోపి, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆజాతశత్రువు, ఆర్యవైశ్య ప్రముఖుడు చీరాల వైయస్ మృతి



చీరాల, అక్టోబర్ 09, ప్రజాపాలన : ఆజాత శత్రువుగా, మంచితనానికి మరో రూపంగా, అన్ని వర్గాల ప్రజలకు ఆప్తునిగా, చీరాల వైయస్ గా పేరొందిన ఆర్య వైశ్య ప్రముఖులు, రాజ్ కమల్ లాడ్జ్ అధినేత యెనిశెట్టి సత్యనారాయణ (వైయస్)(87) సోమవారం మృతి చెందారు. చీరాల చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా, రైల్వే జెడ్.ఆర్.యు.సి.సి.మెంబర్ గా, వైస్ చైర్మన్ గా అనేక పదవులు అధిరోహించినా, అహంకారాన్ని దరి చేరనీయక, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, తలలో నాలుకలా, అందరికీ అండగా నిలిచేవారు. పలు పదవులు అధిరోహించి, ఆ పదవులకే గౌరవం తెచ్చారనటంలో అతిశయోక్తి లేదు. అపర చాణుక్యులు, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వంటి ఎందరో రాజకీయ అతిరథ మహారథులకు, ఎంతో సన్నిహితంగా ఉండేవారు. పేద, ధనిక, చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా, అందరినీ గౌరవిస్తూ, అందరితో మర్యాద పూర్వకంగా మాట్లాడే, వైయస్ మృతి చెందటం పట్ల, చీరాల ప్రాంతం శోక సంద్రంలో మునిగిపోయింది. రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా, దేశ విదేశాలలో ఉన్న పలు రంగాల ప్రముఖులు వై.యస్.మృతి పట్ల తీవ్ర సంతాపం ప్రకటించి, వైఎస్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వైయస్ కు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మంగళవారం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## బాల్యవివాహాల నియంత్రణకు ప్రత్యేక గ్రామ సభలు ఏర్పాటు చెయ్యాలి: జిల్లా కలెక్టర్ రాజా బాబు

మచిలీపట్నం అక్టోబర్ 09 ప్రజాపాలన :మచిలీపట్నం సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం స్పందన హాల్ లో బాల్యవివాహాలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజా బాబు మాట్లాడుతూ బాల్య వివాహాల పై తల్లిదండ్రులు లలో అవగాహన కల్పించాలి.......చిన్నతనం లో వివాహం చేసుకోవడం పై కలిగే నష్టాలను వివరించాలి....మానసికం గా విద్యార్థినులకు బాల్య వివాహాలను ఎదిరించే ధైర్యం పాఠశాల నుండే నేర్పించాలి అని కలెక్టర్ అన్నారు ఆడపిల్లలకు శారీరక ధృఢత్వం ఎంతో అవసరమని బాల్య వివాహాలు చేసుకోవడం తో శారీరక రుగ్మతల పై అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ కోరారు. ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేసి బాల్య వివాహాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి సువర్ణ, జిల్లా వైద్య శాఖ అధికారి గీత భాయ్ తదితరులు పాల్గొన్నారు

## భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో క్యూబా దేశ విప్లవకారుడు చేగువేరా 56వ వర్ధంతి వేడుకలు



మచిలీపట్నం అక్టోబర్ 09 ప్రజాపాలన : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో సోమవారం క్యూబా దేశ విప్లవకారుడు చేగువేరా 56వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా చేయడం జరిగింది. ఈరోజు చేగువేరా 56వ వర్ధంతి కార్యక్రమాన్ని స్టార్ కాలేజ్ విద్యార్థులతో చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ సమరం మాట్లాడుతూ క్యూబా దేశ స్వతంత్రం కోసం అనేక ఉద్యమాలు చేసి క్యూబా దేశనికి స్వతంత్ర అందించిన గొప్ప స్వతంత్ర వీరుడు విప్లవకారుడు చేగువేరా వర్ధంతి కార్యక్రమాన్ని చేయడం ఆనందదాయకం దేశ స్వతంత్ర ఉద్యమంలో పోరాడుతూనే ప్రపంచానికి అనేక ఆలోచన విధానాన్ని స్వతంత్ర పోరాటాన్ని ఉద్యమాన్ని ప్రణాళికలను అందించే విధంగా ప్రపంచానికి ఆదర్శవంతంగా ఎదిగిన చేగువేరా ఈరోజు ఒక టీ షర్టు మీద బైక్ పోస్టల్ మీద ఒక ఫ్యాషన్ హీరో లాగా ఈరోజు యువకుల అర్థం చేసుకునే విధంగా ఆయన జీవితం ఉంది కానీ ఆయన యొక్క విప్లవ వీరత్వానికి క్యూబాలో వైద్యుడిగా అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజల స్వేచ్ఛ స్వతంత్రం కోసం ఆయన అందించిన సేవ ఈరోజు యువతీ తెలుసుకోవాలి ఆస్మానే వ్యాధితో బాధపడుతున్న స్వతంత్ర ఉద్యమాన్ని కొనసాగిస్తూనే ప్రపంచానికి ఒక కొత్త నిర్వచనాన్ని పోరాడే తత్వాన్ని అందించిన మహావీరుడు అమెరికా సైన్యానికి బందీ అయి వారి హింసకాండకి తన ప్రాణాలను అర్పించిన విప్లవీరుడు చేగువేరా తన ఆశయాన్ని ముందు తీసుకెళ్తామని తన కలగన స్వప్న నెరవేరుస్తామని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చెప్పడం జరుగుతుంది కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుఖేష్ జిల్లా సహాయ కార్యదర్శి రాజేష్ జిల్లా ఉపాధ్యక్షుడు కీర్తి స్టార్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు

# మౌలిక వసతులకు, అభివృద్ధికి ఆమడ దూరంలో చంద్రగిరి నియోజకవర్గం...

చిన్నగొట్టిగల్లు మండలం, అక్టోబర్ 09 (ప్రజాపాలన న్యూస్,): కనీస మౌళిక వసతులకు ఆమడ దూరంలో చంద్రగిరి నియోజకవర్గంలోని మండలాలు... అభివృద్ధి చెందింది అని చెబుతున్న ఎమ్మెల్యే ఎక్కడ అభివృద్ధి జరిగిందో ప్రజలకు వివరించాలని... చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి అన్నారు. చిన్నగొట్టిగల్లు మండలం, చిట్టేచర్ల పంచాయతీ నగిరి హరిజనవాడలలో “బాబుతో నేను” అనే కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి కరపత్రాలను పంచుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై ప్రజలకు వివరిస్తూ... ఏ తప్పు చేయకపోయినా వైసిపి ప్రభుత్వం కక్షపూరితమైన రాజకీయాలు చేస్తున్నాయని ప్రజలకు పులివర్తి సుధా రెడ్డి వివరించారు. గత కొద్ది రోజులుగా సుధా రెడ్డి పలు గ్రామాలలో ఇంటి ఇంటికి తిరుగుతూ గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ... మేము ఉన్నామని భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. కోట్లాది రూపాయలతో గ్రామాలలో చేపట్టినట్లు చెబుతున్న అభివృద్ధి ఎక్కడ దాగిందో చెప్పగలరా... చిన్నగొట్టిగల్లు మండలంలో రెండు రోజులు పర్యటనలో ఇన్ని సమస్యలా అంటూ ఆవేదన వ్యక్తంచేశారు. గత నెల వరకు నియోజకవర్గమంతా ఎక్కడ లేని విధంగా 410 కోట్లతో అభివృద్ధి చేశామని చెబుతున్న ఎమ్మెల్యే ఇప్పుడు కొత్తగా 975 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధికి కర్చు పెట్టామని అంటూ అంకెల గారడీలతో ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ప్రతిపక్షం అడుగుతోంది ఎమ్మెల్యే అభివృద్ధి జాడ ఎక్కడ అని... గ్రామాలలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో ప్రజలు ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నట్లు తెలియజేశారు. స్వాతంత్రం రాకముందు గ్రామాలలో కరెంటు ఫోలు లేక కర్రలకు కరెంటు తీగలు వేలాడేటివని పెద్దలు చెప్పేవారని, అలాంటి చిత్రాలే నేడు చిన్నగొట్టిగల్లు మండలంలో ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయని... ఇదేనా మీరు చేసానని చెబుతున్న అభివృద్ధి అంటూ ప్రశ్నించారు. గ్రామాలలో సమస్యలు చెప్పుకుంటే



గ్రామస్తులను భయపెట్టి సమస్యలే లేనట్టుగా కథలు కథలుగా చెప్పేస్తున్నరంటూ ఎద్దేవ చేశారు. ఎమ్మెల్యే ఎన్నికల ముందు మీరు గ్రామాలలో పర్యటించండి,మీరు చేసానని చెబుతున్న అభివృద్ధి ఎక్కడ దొరుకుతుందో తెలుస్తుందన్నారు. టిడిపి ప్రభుత్వంలో నాని అభివృద్ధి చేస్తుంటే అడ్డుకున్నారు. నేడు ప్రభుత్వం మీది... ఎమ్మెల్యే మీరే...అయినా మీరే అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. ఇదేమి మతలబు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాగైతే ప్రజలు ఎప్పుడు అభివృద్ధి చెందుతారు. స్వార్థ రాజకీయాల కోసం అడ్డదారుల్లో అందలమెక్కాలని చూస్తున్న ఎమ్మెల్యేకి ప్రజా సమస్యలు పట్టవా..? అని ప్రశ్నించారు. ప్రజల చిన్న చిన్న సమస్యలను తీర్చాలంటే అధికార పార్టీ ఎమ్మెల్యే అనుమతి కచ్చితమా, తాసిల్దార్ కార్యాలయంలో సంతకం పెట్టాలన్నా, మండల సమావేశంలో అభివృద్ధిపై చర్చించాలన్నా ,సొంత ఆస్తుల రిజిస్ట్రేషన్ లు జరగాలన్నా... పంచాయితీల మంచి నీరు, వీధిలైట్లు, కావాలన్నా... ఏరియా ఆసుపత్రిలో సరైన వైద్యం అందాలన్నా... చివరికి దోమలకు మందు కొట్టాలన్నా... ఎమ్మెల్యే అనుమతి ఉంటేనే అంటున్న అధికారుల పరిస్థితి ఏమిటో అంటూ పట్టడం లేదన్నారు. ఇలా అయితే చంద్రగిరి నియోజకవర్గ ఎలా అభివృద్ధి చెందుతుంది ఎప్పటికీ అభివృద్ధి చెందుతుంది. ప్రజలు పై విషయాలను గమనించి పులివర్తి నానికి ఒక్క అవకాశం ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలుపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 10,అక్టోబరు 2023

## ప్రవాసంలో బీజేపీ రాజకీయ చిచ్చు..

ఇటీవల కొన్ని పశ్చిమ దేశాల్లో తలెత్తుతున్న ఖలిస్థానీ కార్యకలాపాలు భారత వ్యతిరేక శక్తులతో చేతులు కలిపిన కొన్ని ప్రవాస భారత బృందాల దుష్టపన్నాగాలను మరోసారి మన ముందుకు తెచ్చాయి. ఒకింత తొట్రుపాటుపడినా ఇది భారత దేశం ఎదుర్కోగలిగే సవాలు మాత్రమేనని గుర్తుంచుకోవాలి. అయితే భారత వ్యతిరేక శక్తుల నుంచి ఎదురయ్యే ముప్పు, ప్రవాస భారతీయులు ఇంటాబయటా విసిరే సవాళ్ల మధ్య తేడాను మనం గమనించాలి. రెండోది భారతదేశానికి,ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాస భారతీయులకు మధ్యన గల సంక్లిష్ట రాజకీయ సంబంధాలను ఇది గుర్తు చేస్తుంది.ప్రవాస భారతీయులు సొంత గడ్డపై, విదేశాల్లో చేపడుతున్న రాజకీయ కార్యకలాపాలు భారత దౌత్య వ్యవస్థకు పరీక్షగా మారుతున్నాయి. విదేశాల్లో స్థిరపడిన మోదీ అనుకూల భారతీయుల నుంచి లబ్ధి పొందేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నది. ప్రస్తుత దౌత్యసమస్య అనే నాణేనికి మరోవైపున మోదీ వ్యతిరేక ఎన్నారైలు ఉన్నారు. దౌత్య వ్యవహారాల్లోకి, స్వదేశీ రాజకీయాల్లోకి ప్రవాసులను లాగడం వల్ల లాభమూ ఉంటుంది, నష్టమూ ఉంటుంది. ప్రధాని విదేశాలకు వెళ్లినప్పుడల్లా బీజేపీ ప్రవాస భారతీయులను సమీకరించి మోదీ మోదీ మోదీ అని నినాదాల మోత మోగిస్తుండటం వల్ల, స్వదేశీ రాజకీయాల్లోకి వారిని లాగడం వల్ల ప్రవాసుల్లో రాజకీయాలు బలపడుతూ వచ్చాయి. లండన్, న్యూయార్క్, హ్యూస్టన్ తదితర విశ్వనగరాల్లో మోదీ అనుకూల బృందాల కార్యకలాపాలను టీవీల్లో చూపితే ఆయనను రాజకీయంగా వ్యతిరేకించేవారు ఊరుకుంటారా? తమ వాణిని కూడా వినిపించాలని పట్టు పడతారు. పూర్తిగా వ్యక్తిగత శైలిలో ప్రధాని నెరపే దౌత్యం ప్రవాసులకు మాతృదేశం పట్ల ఉండే ప్రేమకు, ఒక రాజకీయ నాయకునిపై ఉండే అభిమానానికి మధ్య హద్దులు చెరిపేస్తున్నది.ఢిల్లీ పాలకవర్గానికి ఆ సంగతి తెలుసు. పైగా ప్రవాస భారతీయుల రాజకీయ సమీకరణకు ముందుగా అడుగులు వేసింది వారే. విదేశాల్లోని మోదీ అనుకూల బృందాలకు స్వదేశంలో ప్రచారం దక్కేలా బీజేపీ చర్యలు చేపట్టింది. అదే సమయంలో ఇతరులు మోదీ వ్యతిరేకులకే కాదు, భారత వ్యతిరేకులకూ ప్రచారం కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. భారత మీడియాలోని వర్గాలు బీజేపీకి వంతపాడుతూ ప్రధానిని విమర్శించడం దేశాన్ని విమర్శించడంగా భాష్యం చెప్తున్నాయి. ఈ ధోరణి ప్రవాస భారతీయులు స్థిరపడ్డ దేశాల్లో ఆందోళనకు దారితీసింది. అనేక దేశాలు భారతదేశంలోని రాజకీయ విభేదాలు తమతమ స్థానిక రాజకీయాల్లోకి ఎక్కడ చొచ్చుకు వస్తాయోనని, దౌత్య సంబంధాలను ఎక్కడ దెబ్బతీస్తాయోననే అనుమానంతో ప్రవాస భారతీయ రాజకీయులపై ఓ కన్నేసి ఉంచుతున్నాయి.ఆసక్తి కలిగించే అంశమేమంటే ప్రవాస భారతీయుల రాజకీయ కార్యకలాపాల వల్ల స్వతంత్ర భారతం ఎదుర్కోబోయే సవాళ్లను జాతీయోద్యమ నాయకత్వం ఆ రోజుల్లోనే గుర్తించింది. 1947 నాటికే భారత దేశ ఉదాహరణను, విజయాలను అనుసరించి బ్రిటిష్ సామ్రాజ్యంతోపాటు ఇతర యూరోపియన్ సామ్రాజ్యాలన్నింటిలో వలసవాద వ్యతిరేక ఉద్యమాలు ఊపందుకుంటున్నాయి. అనేక బ్రిటిష్ వలసదేశాల్లో ప్రవాస భారతీయులు ఆ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఆ పరిస్థితుల్లో మాతృదేశమైన భారత్ ప్రవాస భారతీయులతో ఏ తరహా సంబంధాలు కలిగి ఉండాలన్న ప్రశ్న అప్పటి జాతీయ నాయకత్వాన్ని వేధించింది. ప్రవాస భారతీయులతో భారత్ సంబంధాల్లో మూడు రకాల ఆలోచనలు నాటి జాతీయ నాయకత్వంలో ఉండేవని దౌత్యవేత్త నిరంజన్ దేశాయ్ 'ఇండియా అండ్ ఇట్స్ డయాస్పోరా' (ఇండియన్ ఫారిన్ అఫేర్స్ జర్నల్, అక్టోబర్–డిసెంబర్– 2006) అనే వ్యాసంలో రాశారు. ఆగాఖాన్, సర్ ఫిరోజ్‌షా మెహతా వంటివారు బ్రిటిష్ వలస దేశాల్లోని ప్రవాస భారతీయులతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండాలని, భారతీయులు అధిక సంఖ్యలో ఆయా దేశాలకు వలస వెళ్లేందుకు మార్గం సుగమం చేయాలని వాదించారు. అధిక జనాభా కలిగిన భారత్ నుంచి ఎంత ఎక్కువ మంది వలస పోతే భారం అంత తగ్గుతుందని వారు ఆశించారు.తేజ్ బహదూర్ సప్రూ, జీఏ నటేశన్, వీఎస్ శ్రీనివాసశాస్త్రి, పురుషోత్తం దాస్ ఠాకూర్ దాస్‌తో కూడిన రెండోవర్గం మరికొంచెం ముందుకు వెళ్లింది. వలసవెళ్లిన భారతీయుల హక్కుల గురించి నొక్కిచెప్పారు. బ్రిటిష్ సామ్రాజ్యంలోని వలస దేశాలన్నిటిలోని ప్రవాస భారతీయులకు స్థానిక ప్రజలతో సమానంగా హక్కులు కల్పించాలని వారు వాదించారు. సామ్రాజ్యంలోని పాలితులుగా వలస వచ్చినవారు, స్థానికులు దేశం, జాతి అనేవాటితో నిమిత్తం లేకుండా సమాన హోదా పొందాలని వారు విశ్వసించారు. అందువల్ల ఆయా విదేశాల్లోని ప్రవాస భారతీయుల హక్కులకోసం స్వతంత్ర భారతం క్రియాశీలకంగా కృషి చేయాలని తెలిపారు.మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ ఆ రెండు వర్గాలతో విభేదించారు. వారిది మానవీయమైన వైఖరిగా వ్యాసకర్త నిరంజన్ దేశాయ్ అభివర్ణిస్తారు. బ్రిటిష్ వలస దేశాల్లోని భారత సంతతి ప్రజలు స్థానికులతో కలిసిపోయి ఆతిథ్యదేశంతో మమేకం కావాలని గాంధీ, నెహ్రూలిద్దరూ భావించారని వివరించారు. సొంత దేశానికి, ప్రవాస దేశానికి మధ్య ఎలాంటి ద్వంద్వ విధేయత రావద్దని హెచ్చరించారు. ప్రవాస భారతీయులు తమతమ ఆతిథ్య దేశాల పౌరసత్వ హక్కులను సాధించుకుని ఆయా దేశాలలో భాగమైపోవాలని నెహ్రూ తరచుగా చెప్పేవారు. ఆ రోజుల్లో దేశాదేశాల్లో భారతదేశ వలస విముక్తి కోసం ప్రచారోద్యమ బాధ్యతలు నిర్వహించిన కాంగ్రెస్ శాఖలుండేవి. కార్యకర్తలూ ఉండేవారు. వీకే కృష్ణమీనన్ మొదలుకుని నేతాజీ సుభాష్ చంద్రబోస్ దాకా విదేశీ గడ్డ మీద నుంచి భారత స్వాతంత్ర్యం కోసం కృషి చేసిన ప్రముఖులెందరో ఉన్నారు. స్వతంత్ర భారతదేశ స్థానిక రాజకీయాలకు, విదేశాల్లోని ప్రవాస భారతీయుల రాజకీయాలకు మధ్య స్పష్టమైన విభజన రేఖ ఉండాలని నెహ్రూ నొక్కిచెప్పేవారు. వారి (ప్రవాస భారతీయుల) పట్ల మన ఆసక్తి సాంస్కృతిక, మానవీయ అంశాలకే పరిమితం అవుతుంది, రాజకీయాలకు ఇక్కడ తావులేదు అని 1947లో లోక్‌సభలో ఆయన చెప్పారు. అప్పట్లో బ్రిటిష్ భూభాగాల విషయమై చెప్పిన ఈ మాటలు నేడు యావత్తు ప్రపంచంలోని ప్రవాస భారతీయులకు వర్తిస్తాయి. విదేశాల్లోని భారతీయులు ఆయాదేశాల పౌరులైపోయిన తర్వాత మాతృదేశ రాజకీయాల్లో తలదూర్చడం వారు మానుకోవాలి.కాగా గతకొద్ది సంవత్సరాలుగా బీజేపీ ఇందుకు భిన్నమైన మార్గంలో పోతున్నది. స్వదేశీ గడ్డపై రాజకీయ లబ్ధి కోసం ప్రవాస భారతీయులను అంతకంతకూ అధికంగా సమీకరించే పనిలో పడింది. తద్వారా ప్రవాసుల్లో రాజకీయాలు పొడసూపడానికి, వారు ఇతోధికంగా భారత రాజకీయాల్లో తలదూర్చడానికి కారణమైంది. మతానికి, రాజకీయాలకు మధ్య విభజన రేఖను మసకబార్చడం ద్వారా కేవలం సామాజిక, సాంస్కృతిక శాఖలకే పరిమితమైన ప్రవాసుల కార్యకలాపాలకు రాజకీయం పులిమేసింది. ప్రవాస భారతీయులకు ఆశ్రయమిచ్చిన దేశాలతో భారత్ దౌత్య సంబంధాలపై దీని ప్రభావం పడుతుందని ముందుగానే ఊహించినవారికి తాజా పరిణామాలు ఆశ్చర్యం కలిగించవు. కొందరు ప్రవాస రాజకీయ జీవులు ఈ తరహా ఎత్తుగడలకు సై అంటున్నారు. బ్రిటిష్ ప్రధాని రిషీ సునక్ ఇంగ్లండ్‌లో గోపూజలు చేస్తున్నారు. ఢిల్లీలో ఆలయ సందర్శనను పెద్దఎత్తున ప్రచారం కోసం వాడుకున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో బిజెపి చెలగాటాలు

మీడియాను మోడియాగా మార్చేస్తున్నారనే ఆరోపణల మధ్య ఏక కాలంలో పరస్పర విరుద్ధమైన వైసిపి, టిడిపి, జనసేన మూడింటినీ లోబర్చుకోవడమే గాక బిఆర్ఎస్ పైనా ఒత్తిడి పెంచడం బిజెపి కుటిల నీతికి దర్పణం. తమలో తాము కలహించుకుంటూ రాష్ట్రానికి అన్యాయం చేసే ఈ పార్టీలు బిజెపిని మాత్రం ప్రశ్నించడం లేదు. పైపెచ్చు పరస్పర కలహాలతో జుట్టు దాని చేతుల్లోనే పెడుతున్నారు. తొమ్మిదిన్నరేళ్లుగా పేరబెట్టిన కృష్ణా జలాల పంపిణీ సమస్యపై ఆదరాబాదరాగా ట్రిబ్యునల్‌కు కొత్త విధివిధానాలను ప్రకటించడం ద్వారా తెలంగాణ ఎన్నికల్లో అవకాశాలు పెంచుకోవాలన్న బిజెపి తాపత్రయం స్పష్టమైపోయింది.అన్నిచోట్లా ఆధిపత్య రాజకీయాలు నడుస్తున్నట్లు అర్థమవుతున్నది. దీన్ని తరచూ అప్రకటిత ఎమర్జెన్సీ అంటున్నారుకానీ దొడ్డిదోవన తెచ్చిన ఈ నిరంకుశత్వం అప్పటి కంటే దారుణంగా తయారైంది. లౌకిక ప్రజాస్వామ్యాన్ని, సమాఖ్య తత్వాన్ని కాలరాచే బిజెపి రాజకీయ దాడులకూ కుయుక్తులకూ తెలుగు రాష్ట్రాల పరిణామాలే అద్దం పడుతున్నాయి. ఈ దశలో పాలక పార్టీలు మనుగడ కోసం మోడీకి తలవంచుతున్న తీరు, పిల్లి మొగ్గలు వేస్తున్న వైనం అత్యంత నష్టదాయకం. 'ఉదర పోషణార్థం బహుకృత వేషధారణం' అన్నట్టుగానే రాజకీయాధికారం, ఆధిపత్యం కోసం కేంద్రంలోని బిజెపి–ఎన్‌డిఎ ప్రభుత్వ అధినేత మోడీ, ఆయన మద్దతుదారులు వేస్తున్న వేషాలు తెలుగు రాష్ట్రాలలో రసవత్తర ఘట్టానికి తెరతీశాయి. వచ్చే ఎన్నికల నాటికి ఎలాగోలా ప్రత్యక్ష పరోక్ష మద్దతుదారులను పెంచుకోవాలన్న బిజెపి కూటమిలో ఇంతవరకూ ఒక్కరైనా చెప్పుకోదగిన భాగస్వాములు చేరిందిలేదు. ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనలో దాన్నే తిరగేసి చెబుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్‌డిఎలో చేరతానన్నా తాను నిరాకరించానని సెలవిచ్చారు. ఒక దశలో మోడీ విధానాలపై విరుచుకుపడిన కెసిఆర్ ఇటీవల మౌనం దాల్చడంతో 'బిజెపి, బిఆర్ఎస్‌లు మళ్లీ దగ్గరయ్యాయా..?' అనే సందేహాలు పెరిగిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు మరింత గజిబిజికి కారణమైనాయి. మోడీ మాటలను మంత్రి కెటిఆర్ తీవ్రంగా ఖండించగా ఆ రెండు పార్టీలదీ ఫెవికాల్ బంధమని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నిజానికి టిబిజెపి మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత ఎం.పి కె.లక్ష్మణ్ 2018లో స్వయంగా తమతో పొత్తు కోసం వచ్చారని కెటిఆర్ వెల్లడించారు. ఏది ఎంత నిజమైనా ఈ రెండూ బయటివారికి తెలియని విషయాలే. పారదర్శకత లేని పాలక పార్టీల వ్యూహాలు, అవకాశవాదాలు ఎలా వుంటాయో ఈ ఉదంతాలు వెల్లడి చేశాయి. మోడీ ఒకనాటి రహస్యాన్ని బయటపెట్టి కెసిఆర్‌ను ఇరకాటంలో నెట్టారని ఒక కథనమైతే కేవలం అభూత కల్పనలతో గందరగోళం కోసం విఫలయత్నం చేశారని మరో అభిప్రాయం వినిపిస్తున్నది. బిజెపి, కాంగ్రెస్‌ల మధ్య లేదా ఎన్‌డిఎ, ఇండియాల మధ్య సమ దూరం పాటిసామని కెసిఆర్ చెప్పిన సంగతి తెలిసిందే. బిఆర్ఎస్‌గా మార్చిన తర్వాత దేశవ్యాపితంగా ప్రత్యామ్నాయం తీసుకొస్తామని కూడా ఆయన అన్నారు. అయితే తాము ప్రస్తుతానికి మహారాష్ట్రలో మాత్రమే పోటీ చేస్తామని ఇటీవల కెటిఆర్ స్పష్టీకరించారు. బిఆర్ఎస్ నేస్తంగా వున్న స్పందించలేదు. ఒక విధంగా ఇది వ్యూహాత్మకమేనని, తెలంగాణలో బిఆర్ఎస్ వ్యతిరేక ఓట్లలో చీలిక తేవడానికే ఇలా చేస్తున్నారని అనేకులు భావిస్తున్నారు. కాంగ్రెస్‌లో అనేక సమస్యలు, అనైక్యతలు వున్నా బిఆర్ఎస్‌కు



మజ్లిస్ ఒవైసీ కూడా మూడో ఫ్రంట్ కెసిఆర్ నాయకత్వాన ఏర్పడాలని పిలుపునిచ్చారు. ఇలాంటి తరుణంలో మోడీ మాటలు మరింత వేడిని పెంచాయి. ప్రస్తుతం ఛాతీలో సెకండరీ ఇన్‌ఫెక్షన్‌తో అస్వస్థులుగా వున్న కెసిఆర్ తర్వాతనైనా సమాధానం ఇస్తారేమో చూడవలసి వుంటుంది. ఈ లోగా వచ్చిన ఎన్నికల సర్వేలు కాంగ్రెస్‌కు అనుకూలంగా వుండగా బిజెపి నేతలు మాత్రం తమకు అనుకూలంగా వుంటాయనీ హంగ్ సభలో బిజెపినే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ప్రకటించారు. బిజెపికి సంబంధించిన పలువురు కాంగ్రెస్‌లో చేరగా కొందరు ప్రధాని సభనే బహిష్కరించారు. దాంతో అలిగిన వారికి పదవులు ఇచ్చి మరీ నిలుపుకోవలసిన అగత్యమేర్పడింది.

**తెలంగాణలో పరిణామాలు, మోడీ మాటలు**

ఇంచుమించు ఈ కాలంలోనే చంద్రబాబు అరెస్టు జరగడంతో దానిపై ఐ.టి సిటీలో నిరసనలు వద్దని కెటిఆర్ స్పష్టంగా ప్రకటించారు. మరోవైపున ఆ పార్టీ మంత్రులూ ప్రముఖులే దానిపై విమర్శలు చేశారు. టిడిపి అనుకూల ఓటర్లు ఆంధ్ర ప్రాంత ఓటర్ల కోసం ఇదంతా చేస్తున్నారనే భావన బలపడింది. బిజెపి కూడా రకరకాలుగా స్పందించింది. ఎన్టీఆర్‌తో సహా సినిమా పరిశ్రమ స్పందన లేదనే మాట వచ్చినా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా సినిమావారి సమస్యలు అర్థం చేసుకోవాలని వాదించారు. మరోవైపున గత రెండుసార్లు బరిలో దిగని జనసేన ఈసారి 32 స్థానాల్లో పోటీ చేస్తానని ప్రకటించింది. తెలంగాణలో బిజెపికి మద్దతునిస్తామనే ప్రతిపాదనతో ఎ.పి లో వారి అండదండలు పొందాలనే ఆలోచనతో టిడిపి తెచ్చిన ప్రతిపాదనను బిజెపి తోసిపుచ్చింది. ఎన్‌డిఎలో భాగస్వామినంటూనే పవన్ కళ్యాణ్ 32 స్థానాల్లో పోటీ ప్రకటించినా వీరు అదే ప్రధాన ప్రత్యర్థి అని కెసిఆర్ కూడా అంగీకరించి వున్నారు. అందువల్లనే బహుశా దానికి అవకాశం లేకుండా చేయడం కోసం మోడీ రంగంలోకి దిగారనుకోవాల్సి వుంటుంది. దక్షిణాదిన అసలే టికానా లేని బిజెపి కాంగ్రెస్‌కు ఏ విధంగానూ అవకాశం ఇవ్వకూడదనే గట్టి వైఖరితో వుంది.

**ఎ.పి లో ఎన్ని మెలికలు ?**

చంద్రబాబు అరెస్టు కేంద్ర బిజెపి అండదండలు కనీసం ఆమోదం లేకుండా జరిగి వుండదని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. తెలుగుదేశం లోనూ చాలా మందిలో ఇదే భావం వుంది. అయినా సరే ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేష్, బాలకృష్ణ, అచ్చెంనాయుడు వంటి వారు బిజెపికి సంబంధం లేదని పదేపదే చెబుతున్నారు. ఆ బిజెపి నేతలతో కలసి మాట్లాడితే ఏదో ఉపశమనం దొరుకుతుందని ఢిల్లీలో మకాం వేసినా ఒకరైనా కలుసుకోవడానికి సిద్ధం కాలేదు. అయినాసరే వారికి సంబంధం లేదని లోకేష్ కితాబునిస్తూనే వున్నారు. పవన్ కళ్యాణ్ మరింత గట్టిగా చెబుతున్నారు. ఎ.పి బిజెపి నాయకులు పరిపరివిధాల మాట మారుస్తున్నారు. అరెస్టు తర్వాత టిడిపితో పొత్తు వుంటుందని ప్రకటించిన పవన్ కళ్యాణ్ తాను ఎన్‌డిఎ తోనే వున్నానని పునరుద్ఘాటించారు. సనాతన ధర్మం కాపాడాలని కూడా మరోసారి పిలుపునిచ్చారు. గతంలో చంద్రబాబు, ఇప్పుడు పవన్ కళ్యాణ్ మోడీ సర్కారును పోటీపడి పొగుడుతూనే వున్నారు. కేంద్రంలో మోడీని, రాష్ట్రంలో జగన్‌ను ఓడించడం కోసం టిడిపి, జనసేనలతో కలసి వెళ్తామని సిపిఐ కార్యదర్శి రామకృష్ణ ప్రకటించారు. బిజెపితో ప్రత్యక్ష పరోక్ష అవగాహన అనుబంధం వున్న వారెవరితోనూ కలిసే అవకాశమే లేదని సిపిఎం నాయకులు ఆయా సందర్భాల్లో వెల్లడించారు. బిజెపి నుంచి టిడిపి, జనసేన దూరం కావాలని తాము కోరుతున్నామని రామకృష్ణ చెప్పారు గానీ ఆ పార్టీల కీలక నేతల మాటలు అందుకు పూర్తి విరుద్ధంగా వున్నాయి. ఈ సమయంలోనూ బిజెపి మాత్రం తము జనసేనతోనే పొత్తులో వున్నామనీ, టిడిపి సంగతి పవన్ కళ్యాణ్ చెప్పాలని అంటూ వచ్చారు, మొన్న కోర్ కమిటీ చర్చలంటూ జరిపి అధిష్టానానికి నివేదిస్తామన్నారు. ఇక్కడ గమనించాల్సిందేమంటే ఈ సమయంలోనే ముఖ్యమంత్రి జగన్ ఢిల్లీలో నెంబర్ టూ అమిత్ షా ను కలిసి మాట్లాడి వచ్చారు. ఆయన అక్కడ కలుస్తున్న రోజునే ఇక్కడ హైదరాబాద్‌లో బిజెపి అధ్యక్షుడు జె.పి నడ్డా, మాజీ మంత్రి ప్రకాశ్ జవదేకర్‌లు అనుకూల పత్రికాధిపతులను ప్రత్యేకంగా కలుసుకోవడం చూశాం. జగన్ కుటుంబం 'సాక్షి' పత్రిక యజమాని కూడానని గుర్తుంచుకోవాలి. ఢిల్లీలో 'న్యూస్ క్లిక్'పై దారుణమైన దాడి చేస్తూ పత్రికా స్వాతంత్ర్యం కాలరాస్తున్న బిజెపి పెద్దలు ఇక్కడ మాత్రం ముఖ్యమైన మీడియాతో మంతనాలు జరుపుతున్నారు. ఆ ఘటనపై సంపాదకీయాలు రాస్తూ తెలుగు రాష్ట్రాలలో మీడియాపై దాడిని కూడా ప్రస్తావించిన ఆ రెండు పత్రికలు అదే ఆందోళన వారి ముందుగానీ తర్వాత గానీ వెలిబుచ్చిన దాఖలాలు లేవు. మీడియాను మోడియాగా మార్చేస్తున్నారనే ఆరోపణల మధ్య ఏక కాలంలో పరస్పర విరుద్ధమైన వైసిపి, టిడిపి, జనసేన మూడింటినీ లోబర్చుకోవడమే గాక బిఆర్ఎస్ పైనా ఒత్తిడి పెంచడం కుటిల నీతికి దర్పణం. తమలో తాము కలహించుకుంటూ రాష్ట్రానికి అన్యాయం చేసే ఈ పార్టీలు బిజెపిని మాత్రం ప్రశ్నించడం లేదు. పైపెచ్చు పరస్పర కలహాలతో జుట్టు దాని చేతుల్లోనే పెడుతున్నారు. తొమ్మిదిన్నరేళ్లుగా పేరబెట్టిన కృష్ణా జలాల పంపిణీ సమస్యపై ఆదరాబాదరాగా ట్రిబ్యునల్‌కు కొత్త విధివిధానాలను ప్రకటించడం ద్వారా తెలంగాణ ఎన్నికల్లో అవకాశాలు పెంచుకోవాలన్న బిజెపి తాపత్రయం స్పష్టమైపోయింది. అయిదు రాష్ట్రాల మధ్య పున:పంపిణీ కాకుండా రెండు రాష్ట్రాల మధ్యనే విభజన, అది కూడా ఏకపక్షంగా నిర్ణయించిన షరతుల మీద జరగడం ఎ.పి కి ఆమోదయోగ్యం కాదు. తెలంగాణకూ బలమైన అభిప్రాయాలున్నాయి. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అవార్డుకు ఉమ్మడి ఎ.పి కూడా అభ్యంతరాలు చెప్పి సవాలు చేసింది. ఇప్పుడు ఆ పరిధిలోనే పున:పంపిణీ ఎలా న్యాయమవుతుంది? ఈ విషయంలో కూడా ప్రాంతీయ పార్టీలు ఒకరినొకరు అనుకోవడం తప్ప ఢిల్లీ లోని మోడీ కౌటిల్యాన్ని ప్రశ్నిస్తున్నది లేదు. ఈ తరుణంలోనే మోడీకి అస్మదీయుడైన అదానీ మహాశయుడు వచ్చి ముఖ్యమంత్రి జగన్‌తో భేటీ కావడం, రేవులు సంస్థలు, విశాఖ భూములు ఆయనకు అప్పగించేందుకు రంగం సిద్ధం కావడం యాదృచ్ఛికం కాదు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని జిందాల్స్‌కు కట్టబెట్టడానికి పన్నాగాలు పన్నుతూనే మరోవంక ఎం.పి జీవిఎల్‌తో ప్రైవేటీకరణ నిల్చిపోయిందని చెప్పించడం బిజెపికే చెల్లింది. ఈ అంశంలో ప్రభుత్వం, ప్రాంతీయ పార్టీలు పోరాడింది లేదు. ఇవన్నీ చాలనట్టు మత రాజకీయాలు కూడా తరచూ తలెత్తుతున్నాయి. మత రాజకీయాలను ఎదుర్కొనే బదులు తాము మరింతగా మతోద్ధారకులమన్నట్టు వైసిపి, టిడిపి, జనసేన వ్యవహరిస్తున్నాయి.

**కార్యాచరణే సమాధానం**

అందుకే మోడీ ప్రభుత్వం తెలుగు రాష్ట్రాలకు అన్యాయం చేయడమే గాక స్వంతంగా పునాది లేని చోట చెలగాటమాడగలుగుతున్నది. అన్నిచోట్లా ఆధిపత్య రాజకీయాలు నడుస్తున్నట్లు అర్థమవుతున్నది. దీన్ని తరచూ అప్రకటిత ఎమర్జెన్సీ అంటున్నారుకానీ దొడ్డిదోవన తెచ్చిన ఈ నిరంకుశత్వం అప్పటి కంటే దారుణంగా తయారైంది. లౌకిక ప్రజాస్వామ్యాన్ని, సమాఖ్య తత్వాన్ని కాలరాచే బిజెపి రాజకీయ దాడులకూ కుయుక్తులకూ తెలుగు రాష్ట్రాల పరిణామాలే అద్దం పడుతున్నాయి. ఈ దశలో పాలక పార్టీలు మనుగడ కోసం మోడీకి తలవంచుతున్న తీరు, పిల్లి మొగ్గలు వేస్తున్న వైనం అత్యంత నష్టదాయకం. బడా మీడియా మోడియాగా మారిపోవడంతో వాస్తవాలు పాక్షికంగానే అందుతున్నాయి. కేంద్ర రాష్ట్రాల హానికర విధానాలపై పోరాడవలసిన తరుణమిది. ముందు తెలంగాణలోనూ తర్వాత ఎ.పి లోనూ ఎన్నికలు రాబోతున్నాయి గనక పొత్తుల ఎత్తులే ఇప్పుడు మొత్తం నిండిపోతున్నాయి. ఏ సర్వేలోనూ బిజెపికి అనుకూలత లేకున్నా ప్రాంతీయ పార్టీల ఊగిసలాటలూ అవకాశవాదాలే అంతిమంగా దానికి తాళాలు అప్పగిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తుంది. విజయవాడలో జరిగిన సమగ్రాభివృద్ధి చర్చ, విశాఖ ఉక్కు యాత్ర, తెలంగాణలో ప్రజా ఉద్యమాల వంటి కార్యాచరణలే దానికి విరుగుడు. ప్రజల హక్కులనూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ఐక్య పోరాటాలే ఇప్పుడు మార్గం చూపాలి. బిజెపి వినాశకర విధానాలతో చేతులు కలపని శక్తులను కూడగట్టాలి.

## మనిషి కావాలి !

దునియాని మార్చేదానికి
దేవుడెందుకబ్బా..! ఒక్క మనిషినివ్వండి
చాలుమానవత్వం మినహా
మరే క్వాలిఫికేషన్ ఉండటానికి వీల్లేదు
బతుకు తరగతి గదులు
ఒక్కొక్కటీ దాటుకొస్తున్నా
స్వార్థం సిలబస్ తెలియని
ఒక్క మనిషి చాలు
పురాణాలు జీవ నదులైతే ఏంటి
పురుగుల తట్టయితే ఏంటి
పులుకడిగిన ముత్యంలాంటి
మనిషొకడు కావాలిప్పుడు !
పొరుగువాణ్ణి ప్రేమించడానికి
ఇతిహాసాల్ని ఎత్తుకు తిరగాలా!?
స్పందించాలే గానీ
మనసే మందిరమని చూపగలిగేవాడు
గాలికీ కాలానికీ ముడివేసి
ఒకే కొమ్మకి నవ్వులూ పువ్వులూ
పూయించగలిగేవాడు
తల్లడిల్లే మనసుకీ
చెమ్మగిల్లే కంటికీ
ఓదార్పునిచ్చే గుణం గలవాడు
ఎవడైనా పర్లేదు
ఒక్క మనిషినివ్వండి చాలు !
దేవుడి గురించి
గొప్పగా చెప్పుకోటానికేముంది
మహా అయితే మనిషి చేసినవాడు
అసలు దేవుడితో పనిలేదు
మనిషి కావాలిప్పుడు లోకం ఒట్టిపోయిన
లొట్టిపిట్టలా వుంది యుగాలుగా అదే నడక
ఒక్క నవ్వుతో వెయ్యి యుగాలు
దాటించగలవాడుఆడబిడ్డని ఒంటిసబ్బులా
కాకకంటిపాపలా చూడగలవాడు
అవసరమైతే నిన్నూ నన్నే కాదు
తనను తాను కడిగి ఆరెయ్యగలిగేవాడు
ఒక్కడు చాలు !

**– బంగార్రాజు కంఠ**

## రాజకీయ నేతలకు కాలనీ వాసుల వార్నింగ్

కాకినాడ, అక్టోబరు 9, :డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమజిల్లా మండపేట నియోజకవర్గంలోని అర్తమూరు దళిత కాలనీ వాసులు వారిపేట ముఖద్వారం వద్ద ఒక ఫ్లెక్సీను ఏర్పాటు చేశారు. దళితులకు స్మశాన వాటిక, జల్లు స్నానఘట్టంఇచ్చే వరకు రాజకీయ నాయకులకు దళిత కాలనీలోకి ప్రవేశం లేదని, ఓట్లు అడిగే హక్కులేదని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇది స్థానికంగా తీవ్ర చర్చనీయాంశం అయ్యిందిఅంబేడ్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని మండపేట నియోజకవర్గం పరిధిలోని ఆర్తమూరు గ్రామంలో ప్రస్తుతం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతోంది. ఈప్రాంతంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటా తిరుగుతూ గ్రామ సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు అధికారులకు పలు సూచనలు చేస్తున్నారు.. అదేశాలిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ ఆర్తమూరు గ్రామంలోని దళిత కాలనీలో ముఖద్వారం వద్ద స్థానిక దళిత నాయకులు ఈ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.ఆర్తమూరు గ్రామంలోని దళిత కాలనీలో సుమారు 375 కుటుంబాలు దాదాపు 1500 మంది నివశిస్తున్నారు. ఇక్కడ వీరంతా దళితులే కాగా వీరంతా రామవరం రోడ్డు మార్గంలో చనిపోయిన వారి మృతదేహాలను ఖననం చేస్తుంటారని, అయితే అక్కడ ఎటువంటి సదుపాయాలు లేకపోగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని దళితులు ఆరోపిస్తున్నారు. గతంలో ఇక్కడ జల్లు స్నానఘట్టం ఏర్పాటు చేయాలని అధికారులను కోరగా పంచాయతీ పాలకవర్గం దీనిని వ్యతిరేకించింది. ఇదిలా ఉంటే ఎమ్మెల్సీ, స్థానిక వైసీపీ ఇంచార్జ్ తోట త్రీమూర్తులు చొరవతో సమీపంలోని ఓ ప్రభుత్వ స్థలాన్ని సేకరించి దళితులకు అప్పగించారు. ఇక్కడ దహన సంస్కారాలు చేస్తున్న క్రమంలో కొందరు రైతులు కోర్టును ఆశ్రయించారు. దీంతో అక్కడ సంస్కారాలు నిర్వహించుకోకుండా ఆగిపోయింది. పాతస్థలంలో చేసుకుందామని ప్రయత్నిస్తుంటే అది ఆర్అండ్‌బీ స్థలమని, ఇక్కడ ఎటువంటి ఎటువంటి ఖననాలు చేయవద్దని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు అధికారులు. దీంతో ప్రభుత్వ అధికారులు చుట్టూ తిరుగుతున్నా తమకు ఎటువంటి న్యాయం జరగలేదని, దళితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రోజాకు బయట సరే... ఇంట మద్దతు ఎక్కడా..?



నెల్లూరు, అక్టోబరు 9, :పీ మంత్రి రోజా వ్యవహారంలో ఆ పార్టీ నాయకుల ధోరణి ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. టీడీపీ నాయకుడు బండారు సత్యనారాయణ మూర్తి, మంత్రి రోజాపై తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేసినా సొంత పార్టీ నాయకుల నుంచి పెద్దగా స్పందన రాకపోవడం పార్టీలో చర్చగా మారింది. మంత్రి రోజా వ్యవహారంలో సినీతారల నుంచి స్పందన మొదలైన తర్వాత ఏపీ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది. చంద్రబాబు నాయుడు అరెస్ట్ తర్వాత బాబు కుటుంబ సభ్యులు, సతీమణి, కోడల బ్రహ్మణిల గురించి రోజా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బండారు శృతి మించారు. రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. వ్యక్తిగతంగా ఆమెను కించపరిచేలా బండారు చేసిన వ్యాఖ్యలపై వైసీపీ తరపున కేవలం మహిళా కమిషన్ ఛైర్మన్ మాత్రమే అధికారికంగా స్పందించారు.బండారు వ్యాఖ్యల తర్వాత వాసిరెడ్డి పద్మ డీజీపీకి చర్యలు తీసుకోవాలని లేఖ రాయడంతో బండారును గత వారం నాటకీయ పరిణామాల మధ్య పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయన హైకోర్టును ఆశ్రయించారు. చివరకు ఆయనకు బెయిల్ మంజూరైంది. ఆ తర్వాత కూడా ఈ వ్యవహారం సద్దుమణగలేదు. రోజాపై బండారు చేసిన వ్యాఖ్యల విషయంలో టీడీపీ కొంత ఆత్మరక్షణలో పడింది. రోజా గతంలో తనను అలాగే అవమానించదంటూ తెలుగు మహిళ అధ్యక్షురాలు అనిత ఆరోపించారు.బండారు చేసిన వ్యాఖ్యలపై రోజాకు అనుకూలంగా వైసీపి, బండారుకు మద్దతుగా టీడీపీ సోషల్ మీడియా విభాగాలు నిత్యం దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే రోజాకు మద్దతుగా సినీ నటి ఖుష్బూ రెండు రోజుల క్రితం వీడియో రిలీజ్ చేశారు. బండారు వ్యాఖ్యలు ఏమాత్రం సమర్థనీయం కాదని, నారీశక్తి అంటున్న రోజుల్లో స్థాయికి తగని విధంగా మాజీ మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బండారు క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారుఖష్బూ తర్వాత మహారాష్ట్ర అమ్రావతి ఎంపీ నవనీత్ కౌర్ కూడా స్పందించారు. రోజా తరపున మాట్లాడారు. టీడీపీ నాయకుడి వ్యాఖ్యల్ని ఖండించారు. ఆ తర్వాత నటి రాధిక శరత్ కుమార్, మీనాలు కూడా వీడియోలు విడుదల చేశారు. ఈ మొత్తం ఎపిసోడ్‌లో రోజా, బండారు వివాదంలో టీడీపీ నాయకుడికి వ్యతిరేకంగా సినీతారలు ఏకమయ్యారుఅదే సమయంలో వైసీపీలో ముఖ్యమైన మహిళా నాయకురాళ్లు ఎవరు ఇంతకాలం మాట్లాడకపోవడం చర్చనీయాంశంగా మారింది. మంత్రి రోజాకు వైసీపీలో కీలక స్థానం ఉంది. వైసీపీలో మహిళా మంత్రులు ఎందరు ఉన్నా ఆమె స్థానం ప్రత్యేకమే. బండారుతో రోజా వివాదం నేపథ్యంలో మహిళా మంత్రులు ఎవరు స్వచ్ఛంధంగా ఖండించకపోవడం ఆ పార్టీలో చర్చకు దారి తీసింది. సోషల్ మీడియా పేజీల్లో కూడా ఈ అంశాన్ని లేవనెత్తడంతో పార్టీ దిద్దుబాటు చర్యలు ప్రారంభించిందివైసీపీలో ఉన్న మహిళా నేతలు కూడా రోజా పట్ల కాస్త అక్కసుతోనే ఉన్నట్లు తెలుస్తోంది. మిగిలిన వారి పట్ల ఆమె పెద్దగా స్నేహపూర్వకంగా లేకపోవడం వల్లే తాజా వ్యవహారంలో వారి నుంచి సహానుభూతి రానట్టు తెలుస్తోంది. చివరకు పార్టీ జోక్యం చేసుకుని రోజా తరపున మాట్లాడాలని చెప్పే వరకు మిగిలిన వారు ఎవరు స్పందించకపోవడానికి ఇదే కారణంగా తెలుస్తోంది.వైసీపీ ప్రస్తుత హోంమంత్రి తానేటి వనిత, వైద్యశాఖ మంత్రి విడదల రజిని, మంత్రి ఉషశ్రీ చరణ్ ఈ వారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నా రోజా ప్రస్తావన మాత్రం చేయలుదు. వీరితో పాటు మాజీ మంత్రి సుచరిత, పుష్పశ్రీవాణి సహా పెద్ద సంఖ్యలో మహిళలు ఉన్నా రోజాతో వారికి ఉన్న సంబంధాలు అంతంత మాత్రం కావడం వల్లే అంటి ముట్టన్నట్టు వ్యవహరించినట్టు తెలుస్తోంది. వైసీపీ నాయకురాళ్లు ఎవరు స్పందించకపోవడం, సినీతారలు మాత్రమే ఆమె తరపున అండగా ఉండటంపై అంతర్గత చర్చ జరుగుతోంది.

# ఢిల్లీకి వెళ్లి తేల్చుకుంటారా....?

విజయవాడ, అక్టోబరు 9, : పొత్తుల ప్రకటన తర్వాత పవన్ కృష్ణా జిల్లాలో నాలుగో విడత వారాహి యాత్ర చేపట్టారు. గతంతో పోల్చుకుంటే ఈసారి జోష్ కూసింత తక్కువగా ఉందనే చర్చ జరుగుతోంది. పైగా ఎన్డీఏ నుంచి వచ్చేశానని ఓసారి.. అదేం లేదు.. నేనెక్కడికి వెళ్లలేదని మరోసారి పవన్ చెప్పారు. ఇదే సందర్భంలో ప్రెస్‌మీట్‌లో ఇంకొన్ని కీలక కామెంట్లు చేశారు. వాస్తవానికి పొత్తును ఢిల్లీలో ప్రకటిద్దామని భావించానని.. అయితే రాష్ట్ర పరిస్థితులు, జీ-20 సదస్సులో బీజేపీ అగ్ర నేతలు బిజీగా ఉండడంతో వారికి చెప్పకుండానే చేయాల్సి వచ్చిందంటూ దాదాపు బీజేపీ అధినాయకత్వానికి వివరణ ఇచ్చుకున్నట్టుగా చెప్పారాయన. ఈ క్రమంలో ఢిల్లీ ఎప్పుడు వెళ్తారు..? అడిగిన వెంటనే ఢిల్లీ పెద్దలు అప్పాయింట్మెంట్ ఇచ్చేస్తారా? కలవడానికి కమలం పెద్దలు సుముఖంగా ఉన్నారా లాంటి చర్చలు బయలుదేరాయి. పొత్తులో ఉన్న తమకు మాట మాత్రంగానైనా చెప్పలేదనే ఆగ్రహం బీజేపీ స్థానిక నేతల్లోనే కాకుండా.. ఢిల్లీ లోటస్ లీడర్లకు ఉన్నట్టుగానే కనిపిస్తోంది.పవన్ అనూహ్య ప్రకటన తర్వాత ఇక బీజేపీతో కటీఫేనా..? అనే రీతిలో విశ్లేషణలు కూడా వచ్చేశాయి. వీటన్నింటికి జవాబు చెబుతున్న విధంగా.. పవన్ తన ప్రెస్ మీట్లో వివరించారు. ముందే చెప్పాల్సింది. కానీ.. చెప్పలేకపోయాం. ఇప్పుడు చెబుతాం..అంటూ దీర్ఘాలు తీస్తున్నారాయన. తాను ఎన్డీఏలో ఉన్నానో.. లేనోననే విషయాన్ని చెప్పాల్సింది ఆయనేనని ఏపీ బీజేపీ నేతలు చేసిన కామెంట్స్‌పైనా? సూటిగా స్పందించడానికి తటపటాయించారు పవన్. దీన్ని బట్టి.. పైకి కన్పిస్తున్న విధంగా పవన్ బీజేపీతో తెగదెంపులు చేసుకోవడానికి జనసేనాని అంతగా సుముఖంగా లేరనే వాదన బలంగా వినిపిస్తోంది. అప్పుడున్న పరిస్థితిని బట్టి.. ఏదో ప్రకటించేశారు కానీ.. ఆ తర్వాత తత్వం బోధపడి ఉంటుందనే చర్చ ఇప్పుడు జరుగుతోంది. ఈ క్రమంలో ఆయన ఢిల్లీ టూర్‌పై ఉత్కంఠ నెలకొంది. పవన్‌కళ్యాణ్ ఇప్పటికే బీజేపీ ఢిల్లీ పెద్దల అప్పాయింట్మెంట్ అడిగినట్టు సమాచారం. అయితే వాళ్ళు సుముఖంగా ఉన్నారా? లేదా అన్నది మిలియన్ డాలర్ క్వశ్చన్.వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదన్న పవన్ థియరీ ప్రకారం ఏపీలో నడుచుకోవడానికి బీజేపీ ముందుకు వస్తుందా..? పవన్ బీజేపీని ఒప్పించగలరా..? అన్న అనుమానాలు అందరి మెదళ్లను తొలిచేస్తున్నాయి. టీడీపీతో వద్దు.. బీజేపీ-జనసేన కూటమిగానే ఎన్నికలకు వెళ్దామనే ప్రతిపాదనను పవన్ ముందు పెడితే అప్పుడు రియాక్షన్ ఎలా ఉంటుందన్నది ఉత్కంఠగా మారింది. ఇదే సందర్భంలో .. అటు జనసేన కానీ.. ఇటు టీడీపీ కానీ.. బీజేపీతో మేం వెళ్లేదే లేదని గట్టిగా చెప్పలేకపోతున్నాయి. బీజేపీకి దాదాపు వివరణ ఇచ్చుకున్నట్టుగా పవన్ మాట్లాడితే.. అదే రోజున లోకేష్ కూడా కీలక కామెంట్స్ చేశారు. చంద్రబాబు అరెస్ట్ వెనక బీజేపీ పాత్ర ఉందనడానికి ఎలాంటి ఆధారాల్లేవని.. దాని గురించి నేనేం మాట్లాడనంటూ.. దాదాపు క్లీన్ చిట్ ఇచ్చినట్టుగానే అన్నారు. ఇప్పుడీ పరిణామాలే అందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.ఈ పరిస్థితుల్లో పవన్ ఢిల్లీ వెళ్తే చాలా అంశాలకు అవుననో.. కాదనో సమాధానాలైతే లభిస్తాయని అంచనా వేస్తున్నాయి పొలిటికల్ సర్కిల్స్. మొత్తానికి పవన్‌కళ్యాణ్ ఢిల్లీ టూర్ మీద ఉత్కఠ పెరుగుతోంది

# మరో కార్యక్రమంతో జగన్ సర్కార్



తిరుపతి, అక్టోబరు 9,:ఇప్పటిదాకా అనేక రూపాల్లో వైసీపీ ప్రచారం చేపట్టింది. ఇక నుంచి 'వై ఏపీ నీడ్స్ జగన్' పేరిట మరోసారి ప్రజల వద్దకు వెళ్తోంది. మొన్న ఇంటి తలుపులపై స్టిక్కర్లు వేశారు. ఈసారి ఇంటిపై వైసీపీ జెండా ఎగరేయాలని అడగనున్నారు. సీఎం జగన్‌కు రుణపడి ఉన్నట్లు సంతకాలు సేకరించనున్నారు. వాలంటీర్లతో ఈ కొత్త కార్యక్రమాన్ని చేపట్టాలని ఐప్యాక్ నిర్దేశించినట్లు సమాచారం. ఇప్పటికే మీకు ప్రభుత్వం నుంచి ఇంత లబ్ధి చేకూరిందంటూ చేస్తోన్న ప్రచారంతో ప్రజలు విసుగెత్తారు. స్టిక్కర్లు వేస్తామంటేనే అయిష్టంగా ఒప్పుకొని తర్వాత పీకేశారు. ఇప్పుడు ఏకంగా ఇంటిపై పార్టీ జెండాలు ఎగరేయాలంటే ప్రజల నుంచి స్పందన ఎలా ఉంటుందో అర్థంగాక వలంటీర్లు తలలు పట్టుకుంటున్నారు.వాలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, సిబ్బంది అధికార వైసీపీ ప్రచారంలో తలమునకలవుతున్నారు. ఈ సైన్యం మొత్తాన్ని నిరంతరం ప్రజల్లో ఉంచాలని సీఎం జగన్ ఎప్పటికప్పుడు కార్యాచరణను నిర్దేశిస్తున్నారు. 'గడప గడపకూ మన ప్రభుత్వం' పేరిట ప్రతి కుటుంబానికీ ఎంత లబ్ధి చేకూరిందనే వివరాలు వెల్లడిస్తూ ఓ సారి జనం వద్దకు వెళ్లారు. అప్పుడే ఈ సొమ్మంతా మీ జేబుల్లో నుంచి ఇస్తున్నారా? అని ప్రజలు ఎదురు దాడి చేసిన సందర్భాలున్నాయి. పథకాల ద్వారా మిారిచ్చేదెంత.. ధరల పెంపు, వివిధ రకాల పన్నులతో గుంజేదెంత? అని ప్రజాప్రతినిధులను నిలదీసిన ఘటనలకు కొదవ లేదు.తర్వాత 'జగనే మా భవిష్యత్తు' అంటూ ఇంటింటికీ సీఎం జగన్ స్టిక్కర్లను అతికించే కార్యక్రమాన్ని చేపట్టారు. కాదంటే ఎక్కడ పథకాలు నిలిపేస్తారోనని లబ్ధిదారులు మౌనం వహించారు. వాలంటీరు స్టిక్కర్ అంటించి వెళ్లాక పీకేశారు. ప్రభుత్వం నుంచి మీ కుటుంబానికి ఇంత లబ్ధి చేకూరిందటగా అంటూ గ్రామాల్లో ఇరుగు పొరుగు ఎగతాళి చేస్తుండడంతో పథకాల లబ్ధిదారులు తలదించుకొని మారు మాట్లాడకుండా పక్కకు పోతున్నారు. కొందరైతే ఎదురు తిరిగారు. ఎవడబ్బ సొమ్ము ఇస్తున్నారంటూ? అధికార పార్టీ నేతలను దుమ్మెత్తి పోశారు. ఇంటి ముందు గుంతల రోడ్లు, రోడ్డు మీదే పారుతున్న మురుగు నీరు చూపించి ప్రజాప్రతినిధుల పరువు దీశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూకుమ్మడిగా పెట్రోలు, డీజిల్ ధరలు పెంచేశాయి. వంట గ్యాస్ధర మండిపోతోంది. నిత్యావసరాలపై జీఎస్టీ పన్నులు బాదేస్తున్నారు. నిరంతరం పెరుగుతున్న కరెంటు బిల్లులు, రవాణా చార్జీలు బెంబేలెత్తిస్తున్నాయి. ఆస్తి, ఇంటి పన్నులు మోతమోగిస్తున్నాయి. వీటితో సతమతమవుతున్న జనం వద్దకు వెళ్లి మరోసారి ఇంటిపై జెండా ఎగరేయమని చెప్పాలంటే వాలంటీర్లు సైతం జంకుతున్నారు.సీఎం జగన్‌కు రుణపడి ఉంటామని సంతకాలు సేకరించాలంటున్నారు. అసలే కారాలు మిరియాలు నూరుతున్న ప్రజల వద్దకు వెళ్లి ఇవన్నీ అడిగితే ఎలా స్పందిస్తారోనని వాలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు జంకుతున్నారు. వైసీపీలో పెరుగుతున్న అభద్రతా భావానికి తాము ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోందని పార్టీ శ్రేణుల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# కూటమిపై అంతా అయోమయం...

గుంటూరు, అక్టోబరు 9, జనసేన అధినేత పవన్ కల్యాణ్ బీజేపీ విషయంలో చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయంగా గందరగోళానికి దారి తీస్తున్నాయి. ఎన్డీఏ నుంచి బయటకు వచ్చి మరీ టీడీపీకి మద్దతు ఇచ్చానని ఆయన ప్రకటించడంతో జాతీయ మీడియా కూడా ఎన్డీఏ నుంచి మరో పార్టీ బయటకు వెళ్లిపోయిందని ప్రచారం చేసింది. అయితే? పవన్ కల్యాణ్ తర్వాతి రోజే ఖండించారు. తాను ఎన్డీఏలోనే ఉన్నానని.. తాను బయటకు వెళ్తే అందరికీ చెబుతానన్నారు. బీజేపీ తమతో కలిసి వస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. బీజేపీతో కలిసే ఉన్నానని అంతిమంగా ఆయన చెబుతున్నారు. కానీ టీడీపీతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తామంటున్నారు. అక్కడే క్లారిటీ మిస్ అవుతోంది. పవన్ కల్యాణ్ బీజేపీతో కలిసి పోటీ చేస్తే ఓట్లు వస్తాయి కానీ సీట్లు రావని అన్నారు. టీడీపీతో కలిసి పోటీ చేస్తే తిరుగు ఉండదని నమ్ముతున్నారు. అదే విషయాన్ని చెబుతున్నారు. టీడీపీతో పోటీ చేయడం ఖాయమని.. సమన్వయ కమిటీని కూడా నియమించుకుంటున్నామన్నారు. బీజేపీతో ఎలాంటి అంశాలు చర్చించకుండా చంద్రబాబుతో ములాఖత్ అయిన తర్వాత పొత్తు విషయం ప్రకటించారు. దీంతో బీజేపీతో జనసేన మైత్రి ముగిసిపోయిందని అంతా అనుకున్నారు. అయితే బీజేపీ కూడా కలిసి వస్తుందని నమ్ముతున్నానని ఆయన పదే పదే చెబుతున్నారు . అసలు బీజేపీ ప్రస్తావన తీసుకు రావాల్సిన అవసరం ఏమిటన్నది మాత్రం రాజకీయవర్గాలకు అంతు చిక్కకుండా ఉంది. ఏపీ రాజకీయాలపై బీజేపీ హైకమాండ్ పట్టించుకునే తీరిక లేకుండా పోయింది. ఇటీవలి కాలంలో ఒక్క అగ్రనేత కూడా ఏపీలో పర్యటించలేదు. ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా ఏపీలో అమిత్ షాతో పాటు జేపీ నడ్డా చెరో సభను ఏర్పాటు చేశారు. వైఎస్ఆర్‌సీపీని విమర్శించారు. అదే రాజకీయం. జనసేనతో కలిసి ఉన్నారో లేదో వారు చెప్పలేదు. జనసేనను పిలవలేదు. మళ్లీ ఏపీ గురించి పట్టించుకోలేదు. ఎన్డీఏ మీటింగ్ కు పవన్ ను ఆహ్వానించారు. ఆయన వెళ్లి వచ్చారు. తాను చెప్పాలనుకున్నది చెప్పానని ఆయన అంటున్నారు. కానీ బీజేపీ హైకమాండ్ ఇక్కడ రాష్ట్ర నేతలకూ సమాచారం ఇవ్వకపోవడంతో ఎలాంటి విధానాన్ని పాటించాలో చెప్పకపోవడంతో.. వారికీ స్పష్టత లేదు. పొత్తులపై కేంద్ర పార్టీ ఆదేశాలకు అనుగుణంగా వెళ్తామని.. చెబుతున్నారు. కానీ అక్కడ్నుంచి ఏ ఆదేశాలు రావడం లేదు. ఏపీలో బీజేపీకి కొన్ని పరిమితులు ఉన్నాయి. ప్రస్తుత అధికార పార్టీ వైసీపీ .. బీజేపీకి ఎంత మేర కావాలో అంత మేర సపోర్టుగా ఉంటోంది. ఏ విషయంలోనూ ఇబ్బంది పెట్టడం లేదు. కావాల్సినప్పుడల్లా సహకరిస్తోంది. ఇంతగా సహకరిస్తున్న పార్టీని దూరం చేసుకోవడం ఎందుకన్న అభిప్రాయంతో ఆ పార్టీ అగ్రనేతలు ఉన్నారన్న అభిప్రాయం ఉంది. అదే సమయంలో వైసీపీ సహకరించినా.. ఎట్టి పరిస్థితుల్లోనూ నేరుగా పొత్తులు పెట్టుకోదు. అదే మైనస్. బీజేపీ .. 2014 నాటి పొత్తులతో పోటీ చేస్తే ప్రయోజనం ఉంటుంది. కానీ అలా చేయాలంటే... ముందు వైసీపీకి దూరమన్న భావన కల్పించాలి. అదే ఇప్పుడు బీజేపీకి పెద్ద చిక్కుగా మారింది.

# టీడీపీ మ్యానిఫేస్టోకు బ్రేక్...


విజయవాడ, అక్టోబరు 9, :తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తొలి విడత మ్యానిఫేస్టోను విడుదల చేశారు. ఈ ఏడాది మే 28వ తేదీన ఆయన టీడీపీ తొలి మ్యానిఫేస్టోను విడుదల చేస్తూ ఆరు గ్యారంట్లీను ప్రజల ముందు ఉంచారు. మలి విడత మ్యానిఫేస్టో ఉంటుందని అప్పుడే చంద్రబాబు ప్రకటించారు. దసరా రోజున మహిళల సమక్షంలో విడుదల చేస్తామని తెలిపారు. దసరాకు ఇక పెద్దగా సమయం లేదు. ఈ లోపు మ్యానిఫేస్టోను ఓకే చేసి ప్రకటించే అవకాశం లేదన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం.స్కిల్ డెవలెప్‌మెంట్ స్కావ్‌ు కేసులో చంద్రబాబు అరెస్టయి ప్రస్తుతం రాజమండ్రి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఒకవేళ బెయిల్ వచ్చినా ఇప్పటికిప్పుడు హడావిడిగా మ్యానిఫేస్టోను విడుదల చేయడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పకడ్బందీగా మ్యానిఫేస్టోను రూపొందించేందుకు స్వయంగా చంద్రబాబు కసరత్తు చేయాల్సి ఉంది. ఈ నెల 24వ తేదీన దసరా కావడంతో ఇంకా పది నుంచి పన్నెండు రోజులు మాత్రమే సమయం ఉండటంతో దసరాకు మలి విడత మ్యానిఫేస్టో సాధ్యం అయ్యే అవకాశాలు లేవు. తొలి విడత... తొలి విడత మ్యానిఫేస్టోను మే 28న మహానాడు వేదికగా చంద్రబాబు ప్రకటించారు. ఆరు గ్యారంటీలను ఆయన ప్రజల ముందు ఉంచారు. పేదలను సంపన్నులను చేయడం, బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికీ నీరు, రైతులకు ప్రతి ఏడాదికి పదిహేను వేల ఆర్థిక సాయం, మహాశక్తి పథకం కింద పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు పదిహేను వందల రూపాయలు ఇస్తామని ప్రకటించారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించే వీలు కల్పిస్తూ తొలి విడత మ్యానిఫేస్టోను ప్రకటించారు. మ్యానిఫేస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని భావించే సమయంలో ఆయన స్కిల్ డెవలెప్‌మెంట్ స్కామ్ కేసులో అరెస్టయ్యారు. మరో వైపు జనసేనతో పొత్తు కూడా జైలులో ఉన్నప్పుడే అధికారికంగా ఖరార యింది. దీంతో పవన్ కల్యాణ్‌తో కలసి ఆయన మలి విడత మ్యానిఫేస్టోను విడుదల చేసే అవకాశాలు కూడా లేకపోలేదు. తాను జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత మ్యానిఫేస్టోపై పవన్ తో చర్చించిన తర్వాతనే విడుదల చేస్తారా? లేదా తాను ముందుగా చెప్పినట్లే దసరా రోజున కొన్ని పథకాలతో రిలీజ్ చేస్తారా? అన్నది చూడాల్సి ఉంది. ఎక్కువ భాగం మ్యానిఫేస్టో విడుదల వాయిదా పడే అవకాశాలే మెండుగా కనిపిస్తున్నాయి.

## పేద కుటుంబానికి ఆర్థిక సాయం



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్. సీతారాంపేట గ్రామపంచాయతీ లోని ఎస్సీ కాలనీలో శ్రీవరం నరసయ్య గారి భార్య శ్రీ వరం మల్లెమ్మ స్వర్గస్తులైనారు వారు నిరుపేద కుటుంబీకులు అయినందున గ్రామ సర్పంచ్ చేమూరు నిర్మల నాగరాజ్ ఎమ్మెల్యే గారికి మండల ఇన్చార్జ్ గున్నేరు కిషోర్ కుమార్ రెడ్డి గారికి ఈ విషయం తెలిపి నిరుపేద కుటుంబానికి మీ తరపున ఆర్థిక సహాయం చేయాలని కోరడమైనది వేణు వెంటనే గౌరవనీయులైన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు స్పందించి ఆర్థిక సహాయాన్ని ఏర్పేడు మండల ఇన్చార్జ్ గున్నేరి కిషోర్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా పేద కుటుంబమైన శ్రీ వరం మల్లమ్మ కుమారుడు శ్రీ వరం చంగల్ రాయులు వారి కుటుంబానికి గున్నేరు కిషోర్ కుమార్ రెడ్డి గారు వారి ఇంటి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వారికి ఆర్థిక సహాయం అందించారు అక్షరాల 10000 రూపాయలు ఈ విషయమై గ్రామస్తులంతా ఎమ్మెల్యే గారికి వారి కుటుంబానికి ఏర్పేడు మండలం ఇన్చార్జికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీ వరం సునీల్ గ్రామస్తులంతా పాల్గొన్నారు .

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఒక వరం



ప్రజాపాలన,( ఎస్ఆర్ పురం- ప్రతినిధి): ఎస్ఆర్ పురం మండలం ఏఎం పురం సచివాలయం లో జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ మల్లికమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగనన్న సురక్ష జిల్లా ప్రత్యేక అధికారి రవిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల ఇంటి వద్దకే వైద్యం అందించాలని ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా పేద ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించాలని భావనతో జగనన్న సురక్ష ద్వారా ఉచిత మందులు, ఉచిత వైద్య పరీక్షలు మొదలగు వ్యాధి నివారణకు తగిన వైద్యం అందించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రపంచంలోని ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం ఏ ప్రభుత్వం చేయని విధంగా జగనన్న ప్రభుత్వం చేయడం గర్వకారణంగా ఉందని అన్నారు. అనంతరం వైద్యులకు ఉచిత మందులను పంపిణీ చేశారు. వివిధ రకాల స్టాల్ ను ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రమణ ప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో కృష్ణయ్య ,తాసిల్దార్ లోకనాథం పిళ్లై , మండల వైద్యాధికారిణి డాక్టర్ పల్లవి,డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం, సందీప్ రాజు, గౌరీ, పంచాయతీ కార్యదర్శి కేశవులు ,మండల నాయకులు లోకనాథ రాజు, జనార్ధన్ , అమృత రాజు, ఆనంద్ బాబు, జయరాజ్ , హరి, ఆశ వర్కర్లు, వైద్య బృందం, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలోకదం తొక్కిన యువత

**చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా 25వ రోజు రిలే నిరాహార దీక్షలు**



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేటఅక్టోబర్ 9: రాష్ట్ర ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఓటమి భయంతో చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించిందని జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద 25వ రోజు చంద్రబాబు నాయుడు కు మద్దత్తుగా జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి తెలుగు యువత, జన సైనికులు ఆధ్వర్యంలో రెండు పార్టీలు కలిసి రిలే దీక్షను కొనసాగించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ హాజరై సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా నెహ్రూ, వర్మ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం చేతిలో వైఎస్ఆర్సిపి ఓడిపోవడం ఖాయమని గమనించి వైఎస్ఆర్సిపి తప్పుడు కేసులు బనాయించి చంద్రబాబునాయుడు ను జైల్లో పెట్టడం ద్వారా రేపు రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందవచ్చు అనే దుర్మార్గపు ఆలోచనతో చంద్రబాబు నాయుడు పై సాక్ష్యాలు లేనటువంటి తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఈ విషయాలను గమనించిన ప్రజలు రేపు రాబోయే ఎన్నికల్లో వైయస్సార్సీపి పార్టీని రాష్ట్రం నుండి తరిమి తరిమి కొడతారని యువతకు ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మోసం చేశారన్నారు. యువత తలుచుకుంటే రాజ్యాలు తలకిందులు అవుతాయని రేపు రాబోయే రోజుల్లో వైసీపీని ఇంటికి పంపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల తెలుగు యువత అధ్యక్షులు, నాలుగు మండలాల జనసేన అధ్యక్షులు, తెలుగు యువత రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులు, జనసేన రాష్ట్ర జిల్లా నియోజకవర్గ జన సైనికులు తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాన్షిరం 17వ వర్ధంతి సభ



కడప ప్రజాపాలన ప్రతినిధి : ఉదయం స్థానిక ఎన్జీవో హాల్ నందు ఏర్పాటుచేసిన కాన్షిరం 17వ వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా హాజరైన బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు జయరాం మాట్లాడుతూ కాన్షిరాం భారత దేశంలో యుగపురుషుడని కొనియాడారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మొట్టమొదట మహిళ ముఖ్యమంత్రిని భారతదేశానికి అందించిన వ్యక్తి ఈయనే అని తెలిపారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజల అభ్యుదయం కోసం పాటుపడిన ఏకైక వ్యక్తిని తెలిపారు వేలాది సంవత్సరాలుగా ఈ దేశ బహుజనులను అంచివేస్తున్న కులానికి మూల కారణం మనోళ్ళందరూ సమానులు కాదు అనే మనువాద సిద్ధాంతం కారణమని పరిశోధించి పసిగట్టి మన వాదానికి వ్యతిరేకంగా బహుజన్ సమాజ్ పార్టీ ఉద్యమాన్ని మహాత్మ పూలే చత్రపతి సాహు మహారాజ్ శ్రీ నారాయణ గురు పెరియార్ బాబాసాహ బిఆర్ అంబేద్కర్ సిద్ధాంతం వెలుగులో వారి వారసత్వాన్ని కొనసాగించిన మహనీయుడు మాన్యశ్రీ అని తెలిపారు కార్యక్రమంలో పాల్గొన్నారు సగిలి గుర్రప్ప కడప జిల్లా ఇన్చార్జ్ మాట్లాడుతూ కుల వ్యవస్థకు సామాజిక ఆర్థిక రాజకీయ అనే జీవితం గల సంబంధాన్ని విశ్లేషించి ఈ దేశ బహుజనులను వ్యతిరేకంగా కులాన్ని ఆయుధంగా ఉపయోగించి బహుజన కులాలను బలమైన బహుజన రాజకీయ శక్తిగా పరివర్తన చెందిన మహానేత మాన్యశ్రీ కాన్సిరాం అని తెలిపారు బద్వేల్ అసెంబ్లీ అధ్యక్షులు గౌస్ పీర్ మాట్లాడుతూ ఓట్లు మావి సీట్లు మీవా ఇకపై చెల్లదు అని శక్తివంతమైన నిదానంతో ఆధిపత్య కులాల రాజ్యాధికారానికి తూర్పు పొడిచిన మహత్తర రాజకీయ నేత కాన్షిరం అని తెలిపారు ఇంతకాలం బాధితులుగా ఉన్నాము ఇక మనం పాలకులుగా మారుద్దాం అని బహుజనులను చైతన్యపరిచి మన కాలం యోధుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో కొండూరు సూర్య పలుకూరు ఏసోబు రాజు వినోద్ కుమార్ తదితర నాయకులు పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు పాల్గొన్నారు

## నేటి యువత చేగువేరాను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలి ఎగిసే విప్లవ కెరటం చేగువేర



కడప ప్రజాపాలన ప్రతినిధి : ఎగిసే విప్లవ కెరటం చేగువేర అని యువత ఆయనని ఆదర్శంగా తీసుకోవాలని,ఆయన స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగించాలని విభజన హామీల అమలు కోసం కడప ఉక్కు కోసం యువత చే స్పూర్తి తో పోరాటాలలో భాగస్వామ్యం అవ్వాలని DYFI బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ గంగనపల్లి నాగార్జున లు తెలిపారు. చేగువేర వర్ధంతి సందర్భంగా బద్వేల్ పట్టణంలో స్థానిక సుందరయ్య భవనం నందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు అమెరికా సామ్రాజ్యవాదనికి ఎదురొడ్డి, క్యూబా పోరాటంలో కీలకపాత్ర పోషించిన వీరుడు చేగువేర అన్నారు. డాక్టర్ వృత్తిలో వుండి పేదల కోసం అహర్నిశలు కష్టపడి గెరిల్లా పోరాట ఉద్యమాలు నిర్వహించి సామ్రాజ్యవాదుల చేతిలో వీర మరణం పొందాడు అన్నారు. చేగువేరని అందరూ చే అని పిలుస్తారని అన్నారు. ఆయన అక్టోబర్ 9న 1967 అమెరికా సామ్రాజ్యవాదుల చేతిలో వీర మరణం పొందాడు అన్నారు. ఆయన పోరాట పటిమ నేటికి ఆదర్శప్రాయం అన్నారు. ప్రస్తుతం యువతను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయని అన్నారు. విభజన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రత్యేక హొదా,కడప ఉక్కు పరిశ్రమ ను విసమరించింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రాన్ని రాష్ట్ర హక్కుల కోసం మోడీ దగ్గర తాకట్టు పెట్టింది అన్నారు. మతోన్మాదం పేరుతో నేడు దేశంలో అణగారిన వర్గాల పై దాడులు జరుగుతున్నాయని,అత్యాచారాలు ఎక్కువ అయ్యాయి అన్నారు. వీటిని అరికట్టడంలో పాలకులు విఫలం చెందారు అన్నారు. చే ఒక దేశనికో,ఒక వర్గానికో పరిమితం కాదని యావత్ ప్రపంచానికి ఆయన ఒక రోల్ మెడల్ అన్నారు. యువత టీ. షార్ట్స్ పై, బైకులు పై ఆయన బొమ్మ వేసుకుంటే సరిపోదని ఆయన ఆదర్శలని పాటించాలని అన్నారు. యువత హక్కుల కోసం పోరాడటానికి ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో డి.వై.యఫ్.ఐ . పట్టణ ఉపాధ్యక్షులు సురేష్ ప్రసాద్ రెడ్డి యువరాజ్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండాలి



కడప జిల్లా బద్వేల్ : ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని ఆరోగ్యవంతులుగా కావాలని మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణారెడ్డి అన్నారు ఈ సందర్భంగా పాత మున్సిపాలిటీ ఆఫీసులో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పల్లె పల్లెల్లో మంచి స్పందన లభిస్తుందని అన్నారు కార్పొరేట్ వైద్యానికి డీటుగా ప్రజలకు వైద్యం అందిస్తున్నారని అక్కడక్కడ గుండె కాలేయ కిడ్నీ సమస్యలను చూడడం జరుగుతుందని అన్నారు రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయలేనటువంటి అభివృద్ధి పనులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని అన్నారు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అనేక మందికి ప్రజలకు వైద్యం అందిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు తదుపరులు పాల్గొన్నారు

## జగనన్న ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోండి: గ్రామ సర్పంచి ఏ. పద్మజ చింతలచెరువు



కడప జిల్లా బద్వేల్ : బద్వేలు మండలం తొట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చింతలచెరువు సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామ సర్పంచి అధ్యక్షుతన జరగడమైనది. ఈ కార్యక్రమమునకు ఉప సర్పంచి శ్రీకాంతరెడ్డి, వై. వైస్సార్సీపీ నాయకులు వేణు గోపాల్ మొ "పాల్గొని జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా దీర్ఘకాలికమైన వ్యాధులకు ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్లు చేయబడునని పేర్కొనడమైనది. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. జోత్స్న వారు మాట్లాడుతూ నిపుణులైన డాక్టర్ల ద్వారా మెరుగైన వైద్యము అందుబటునని,ఇది ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని దీర్ఘకాల వ్యాధులను బిపి,షుగర్,గుండెకు సంబంధం ఉన్నటువంటి వ్యాధులు, క్యాన్సర్ మొదలగుకు సంబంధించిన తొందరగా కనుక్కొని అన్ని రక్త పరీక్షల ద్వారా సరైన సమయంలో వైద్యం తీసుకొనవలసినదిగా పేర్కొనడమైనది, బి. వెంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్ సంక్రమణ, అసంక్రమణ వ్యాదుల పై ఫ్లిప్ చార్ట్ ద్వారా వివరించారు ఈ కార్యక్రమమునకు మండల మరియు డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ పి జోష్న మండల స్పెషల్ ఆఫీసర్ ఖాదర్ బాషా మండల అభివృద్ధి అధి గారిని స్. నూర్జహాన్,మండల తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి ఆరోగ్య సురక్ష, హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రావతి, ఏ. ఎన్. ఎం లు సి. హెచ్వో.స్ ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

## స్తంభించిన ప్రజా పంపిణీ వ్యవస్థ సర్వర్ మిషన్లు



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్. ఏర్పేడు మండలం లో రేషన్ బియ్యం పంపిణీ కి సంబంధించిన సర్వర్ మిషన్లు పూర్తిగా పనిచేయకపోవడంతో సోమవారం ఉదయం 11 గంటల సమయంలో ముసిలిపేడు, కందాడ, మేర్లపాక, బండారుపల్లి ,మొదలగు గ్రామపంచాయతీలలో సర్వర్ సరిగా పనిచేయకపోవడంతో ప్రజలు రేషన్ బియ్యం తీసుకొనుటకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అందుకు ప్రజా పంపిణీ చేసే వాహనదారులు ఏర్పేడు మండల రెవెన్యూ కార్యాలయం వద్ద వాహనాలను వరుస క్రమంలో నిలిపి రేషన్ బియ్యం పంపిణీ చేసేవారు వారి యొక్క ఆవేదనను ఎమ్మార్వో గారి దృష్టికి తీసుకుని వెళ్లడంతో త్వరలో పరిష్కార మార్గం చూపుతామని ఎమ్మార్వో వారికి హామీ ఇవ్వడం జరిగింది.

## తెలుగు యువత ఆధ్వర్యంలో ఆర్డీవో కి మెమోరాండం



రాజుపాలెం- ప్రజాపాలన :మాజీ మంత్రివర్యులు సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు. కొండమోడు పేరేచర్ల రోడ్డు భారీ గుంతల వల్ల ప్రతినిత్యం యాక్సిడెంట్లు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు కాళ్లు చేతులు విరిగి కొందరు వికలాంగులు అవుతున్నారు. మాచర్లపిడుగురాళ్ల నుండి గుంటూరు వరకు ప్రతినిత్యం వేలమంది ప్రయాణం చేస్తున్నారు ఈ రోడ్డు భారీ గుంతల వల్ల ప్రమాదాలు జరిగి ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతున్నారు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రోడ్డు వేయటం దేవుడికి ఎరుక కనీసం గుంతలు అయినా పూడ్చండి అని సత్తెనపల్లి ఆర్ డి ఓ కి సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో మేమోరాండం ఇవ్వటం జరిగినది.. కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు చిన్నబోయిన రాఘవరావు యాదవ్.. పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు నాగం కార్తీక్. నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు ముప్పాళ్ళ హనుమంతరావు. నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి రంజాన్ వలి. సత్తెనపల్లి మండలం తెలుగు యువత ఉపాధ్యక్షులు తోట వెంకటేష్. సీనియర్ నాయకులు పూజల వెంకట కోటయ్య. గన్నమనేని శ్రీనివాసరావు. కంబాల వెంకటేశ్వర్లు. ఖాసిం. గంగవరపు రామలక్ష్మణరావు. బండారు నాగరాజు. జింకలోకేశ్వరరావు. మారెళ్ళ స్వామి. యక్కలసుబ్బారావు. నన్నేసా. చింతపల్లి సైదా. తదితర తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



శ్రీకాళహస్తి ప్రజా పాలన న్యూస్. .శ్రీకాళహస్తి మండలంలోని ఇనగలూరు గ్రామపంచాయతీలో జరిగింది. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే కుమార్తె బియ్యపు పవిత్ర రెడ్డి ప్రారంభించారు. జగనన్న ఆరోగ్య ఆంధ్రప్రదేషగా చూడాలని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్రమంతటా బృహత్కర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రతి కుటుంబంలోని వ్యక్తికి సంబంధించిన ఆరోగ్య నమూనాను నమోదు చేసి వారికి కావలసిన పరీక్షలను, డాక్టర్లు స్వయంగా ఇంటికి వెళ్లి పరీక్షించి వ్యాధికి తగిన మందులను సకాలంలో, వీలైతే అప్పుడే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శ్రీకాళహస్తి నుండి పల్లం వరకు వెళ్లే రెండు లైన్ల రహదారిని 20 కోట్ల రూపాయలతో ఈ ప్రభుత్వంలో నిర్మించడం జరిగిందని. అదే గత ప్రభుత్వ హయాంలో ఎన్నికలకు ఆరు నెలలుగా ముందుగా వచ్చి బొట్టు పెట్టి గెలవగానే హైదరాబాదుకు వెళ్లే వారిని పాలనంత కొంత మంది పెత్తందారుల కు అప్పజెప్పి వెళ్లే వారని, మా నాన్న గెలిచిన కాలం నుంచి ప్రజలకు సేవ చేసి, ప్రజలు వెంబడే ఉంటూ జగనన్న ప్రభుత్వ కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని పేదవారికి సాయం చేస్తున్నారని కావున మీరందరూ రాబోయే ఎన్నికల్లో మళ్లీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని గెలిపిస్తారని మీకు అందరికీ తెలియజేస్తున్నాను.

## చంద్రబాబును విడుదల చేయాలని సర్వమత ప్రార్థనలు



చందర్లపాడు అక్టోబర్ 9 ప్రజా పాలన ప్రతినిధినారా చంద్రబాబు నాయుడుఅక్రమ అరెస్టును ఖండిస్తూ,ఆ యన ఆరోగ్యం నిలకడగా ఉండాలని చంద్రబాబుని వెంటనే విడుదల చేయాలని తెదేపా నేతల బృందం తో కలిసి మంగళవారం కోనాయపాలెం గ్రామంలో స ర్వమత ప్రార్థనలు చేసిన మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అనంతరం గుడిమెట్ల గ్రామంలో ద్వారక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక అర్చన పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో పలువురు తెదేపా నాయకులు కార్యకర్తలు హాజరైనారు

## భారీ గణనాధుని నిమజ్జన ఊరేగింపును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట అక్టోబర్ 9 ప్రజా పాలన ప్రతినిధిపట్టణం 15వ వార్డు చెరువు బజారులో ట్యాంక్ వద్ద కోటి అం డ్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనా థుని మండపంలో కొబ్బరికాయ కొట్టి గణనాధుని ని మజ్జన ఊరేగింపును ప్రారంభించిన టిడిపి జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఈ కా ర్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ ఇర్రి నరసింహారావు మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## 20 రూపాయల స్టాంపుపై నిర్ణయం వెనక్కి తీసుకోవాలి: బార్ కౌన్సిల్ సభ్యులు



నందిగామ అక్టోబర్ 9 ప్రజా పాలన ప్రతినిధి ఇటీవల బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ప్రతి పిటిషన్ కు 20 రూపాయలు వెల్ఫేర్ స్టాంపు అతికించమని ఉత్తర్వు లు జారీ చేసింది దీనికి వ్యతిరేకిస్తూ నిరసన తెలియ జేస్తూ బార్ అసోసియేషన్ విధులను బహిష్కరించా రు బార్ కౌన్సిల్ సభ్యులు బార్ అసోసియేషన్ లతో ఎలాంటి సంప్రదింపులు చర్చలు జరుపుకుండా ఏక పక్ష నిర్ణయం తీసుకున్నారు దీనివల్ల జూనియర్ న్యా యవాదులు చాలా ఇబ్బంది పడుతున్నారు పేద బ డుగు బలహీన వర్గాలు మధ్యతరగతి కుటుంబాల కు చెందిన కక్షిదారులు కూడా చాలా ఇబ్బంది పడు తున్నారు ప్రతి పిటిషన్ పై 20 రూపాయలు వెల్ఫేర్ స్టాంపు అతికించమనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవా లని పలువురు సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో బా ర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బొబ్బిలిపాటి భాస్క ర్ స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ షేక్ ఆజాద్ సీనియర్ న్యాయవాదులు కాట్రు సత్యనారాయణ యర్రం రెడ్డి బాబురావు మన్నెం నారాయణరావు, సిహెచ్ సాంబ శివరావు చిరుమామిళ్ల శ్రీనివాసరావు ,రామచంద్ర రె డ్డి , కొండ , కోటేశ్వరరావు, మౌళేశ్వరరావు నూతన్ ,బాబు మంగయ్య ,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని డివిజన్ లో ఒకేషనల్ నర్సింగ్ కాలేజీ పై చర్యలు తీసుకోవాలి



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : ఆదోని డివిజన్ లో ఒకేషనల్ నర్సింగ్ కాలేజీ పై చర్యలు తీసుకోవాలి అలాగే కాలేజీ కు పేరు లేకున్నా కళాశాల నడుపుతున్న నర్సింగ్ కాలేజ్ డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ డి యస్ యఫ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ వినతి పత్రం అందజేయడం జరిగింది ధర్నా ను ఉద్దేశించి డి యస్ యఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ ఆదోనిలో నర్సింగ్ ఒకేషనల్ నేషనల్ కాలేజీ లో ఫీజుల దందాకు అడ్డు లేకుండా పోతుంది జి యన్ యమ్,ఏ యన్ యమ్ కోర్స్ చదవాలి అంటే 60000. రూపాయిలు ఫీజ్ కట్టాలి ఫీజు చెల్లించిన కూడా చదువుకోవడానికి విద్యార్థులకు సరైన సదుపాయాలు లేవు ప్రాక్టికల్స్ చేయాలంటే కర్నూల్ కి పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందిలి సౌకర్యాలు లేకున్నా కూడా ఏ విధంగా అంత ఫీజు వసూలు చేస్తున్నారని డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ డిఎస్ఎఫ్ విద్యార్థి సంఘంగా అడుగుతున్నాము ఇంత జరుగుతున్నాకూడా విద్యా అధికారులు పటించుకొకపోవడం దారుణం మరియు కళాశాలలో ఏమైనా ఫీజుల గురించి కని సమస్యలు గురించి మాట్లాడాలి అంటే కరస్పాండెంట్ కర్నూలులో ఉన్న పరిస్థితి ఏర్పడుతుంది. కేవలం కళాశాల లాభదేవాల కోసమే కళాశాల నడుపుతున్న పరిస్థితి ఆదోనిలో ఏర్పడింది కావున ఇప్పటికైనా తక్షణమే ఒకేషనల్ నర్సింగ్ కళాశాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని అనంతరం లిసబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది తక్షణమే నేషనల్ ఒకేషనల్ నర్సింగ్ కాలేజీ పై విచారణ జరిపిస్తాను అని హామీ ఇవ్వడం జరిగిందిలి ఈ సమావేశంలో డిఎస్ఎఫ్ నాయకులు చిన్న గౌతం సూరి విక్రమ్ తదితరులు పాల్గొనడం జరిగింది

# మాన్యశ్రీ కాన్షిరాం ఆశయాలను కొనసాగిస్తాం

### అంబెడ్కర్ నిజమయిన వారసుడు కాన్షిరాం

### ఎమ్మిగనూరు లో బి యస్ పి ని అధికారం లోకి తెస్తాం: మంచాల లక్ష్మీనారాయణ



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి : డి యస్ 4 , బాంసేఫ్ బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్సిరాం గారి 17 వ వర్ధంతి సందర్భంగా ఎమ్మిగనూరు బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయం లో అసెంబ్లీ అధ్యక్షులు ఆరకంటి నాగరాజు గారి అధ్యక్షతన ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మినారాయణ గారు మాన్యశ్రీ కాన్షిరాం గారి చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశం లో బహుజనులు రాజ్యాధికారం దిశగా నడిపించిన ఏకైక నాయకుడు మాన్యశ్రీ కాన్సిరాం గారు అని పేర్కొన్నారు బహుజనులకు రాజ్యాధికారం వస్తేనే బహుజనులు బ్రతుకులు మారుతాయని గ్రహించి బాబాసాహెబ్ అంబెడ్కర్ గారి ఆశయాలను తన భుజాన వెూనుకొని బహుజనులు రాజ్యాధికారం వైపు నడిపించారు అలాగే డి యస్ 4, మరియు బాంసేఫ్ అనే సంస్థలను ఏర్పాటు చేసి ఆ దిశగా ముందుకు సాగుతూ బిసి,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీల కోసం బహుజన్ సమాజ్ పార్టీ ఏర్పాటు చేశారు ఈ రోజు దేశంలోనే 3 వ అతిపెద్ద పార్టీగా కొనసాగుతుంది అంటే అది బహుజన మహనీయుల ఆలోచన పని విధానం కారణమని పేర్కొన్నారు అలాగే మాన్యశ్రీ కాన్సిరాం తరువాత బహుజన సమాజానికి నాయకత్వం వహిస్తున్న బెహెన్జీ కుమారి మాయావతి గారి నాయకత్వం లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రన్న ,జిల్లా ఉపాధ్యక్షులు సామేలు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి బి జి చంద్రన్న ,ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి ఆండ్రి బంగారప్ప ,ఉపాధ్యక్షులు గర్జి ప్రసాద్, సెక్రెటరీ యాకోబు,బి వి యఫ్ కన్వీనర్ చంద్రశేఖర్ ,వీరేశ్,నాగన్న,బొగ్గుల అనుమన్న , మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రత్తిపాడులో వైసీపీ జెండా రెపరెపలాడాలి

### వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎంపీ గీత,ఎమ్మెల్యే పర్వత




ప్రత్తిపాడు ప్రజాపాలన ప్రతినిధి :ప్రత్తిపాడు,రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఆదేశిస్తే ఏ పార్టీ కార్యవ్యాన్ని అయినా విజయవంతంగా పూర్తి చేయడంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ ముందు ఉంటారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదనడానికి వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమమే ఉదాహరణ అని పార్టీ శ్రేణులు వివరించారు.రాష్ట్రంలో దాదాపు చాలా నియోజకవర్గాల్లో కంటే ముందు మండలాల వారీగా ఈ కార్యక్రమంతో ప్రతి వైస్సార్సీపీ కుటుంబ సభ్యుడితో మమేకమైన ఘనత ఎమ్మెల్యే పర్వతకే దక్కుతుందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు.ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలో కార్యక్రమంలో ఎమ్మెల్యే పర్వతతో పాటు ఎంపీ వంగా గీత విశ్వనాధ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ గీత మాట్లాడుతూ దేశ చరిత్రలోనే కుల,మత,పార్టీలకతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అని కొనియాడారు.ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైస్సార్సీపీ జెండా రెపరెపలాడించి సీఎం జగన్మోహన్రెడ్డికి కానుకగా. ఇవ్వాలని కార్యకర్తలకి పిలుపునిచ్చారు.అందరూ బాధ్యతగా తీసుకొని పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు.ప్రతి గ్రామంలో గడప గడపకు పార్టీ క్యాడర్ వెళ్ళి పార్టీ విధానాలు,ప్రభుత్వ పధకాలు వివరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య,మండల పార్టీ ప్రెసిడెంట్ పంచాది వీరబాబు,మండల జెసిఎస్ ఇంచార్జి రామిశెట్టి చినబాబు,ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్,వైస్ ఎంపీపీ బంక్ శ్రీను,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సేరు కృష్ణ,అన్నవరం ట్రస్ట్ బోర్డు మెంబెర్ దలే చిట్టిబాబు,రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ మారిశెట్టి శివకుమార్,జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు రెడ్నం వెంకటేశ్వరరావు,సొసైటీ చైర్మన్ గొంతిన సురేష్,కో ఆప్షన్ మెంబెర్ గంటా చంటిబాబు,నాయకులు గుడాల వెంకటరత్నం,గౌనగాల అప్పలరాజు,మామిడి నరసింహమూర్తి,రామిశెట్టి నాని,కొప్పన గంగారావు,ఒమ్మి రమణ,లొండా బాబు,పినిశెట్టి ప్రకాష్,వాసా రాజు,సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు,సోషల్ మీడియా సభ్యులు ఉమ్మిటి వెంకటరమణ,రామకుర్తి సత్యరాజా,సామన శివాజీ,మండల సచివాలయం కన్వీనర్లు,గృహసారధులు, వాలంటీర్లు,అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వినుకొండ ప్రభుత్వ భూములపై హైకోర్టు ఉత్తర్వులు అమలుచేసి భూమిలేని నిరుపేదలకు పంచాలి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 9 (ప్రజాపాలన ప్రతినిధి.) వినుకొండ ప్రభుత్వ భూములపై ఉన్న హైకోర్టు ఉత్తర్వులను అమలు చేసి ఆ భూములను భూమిలేని నిరుపేదలకు పంచాల ని జై భీమ్ భారత్ పార్టీ పల్నాడు జిల్లా సమన్వయకర్త నర్సారావుపేట అసెంబ్లీ ఇంచార్జ్ డా గోదా జాన్ పాల్ అన్నారు.పల్నాడు జిల్లా స్పందనాలో కలెక్టర్ కి వినుకొండ ప్రాంతంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూముల పై హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేసి రెవిన్యూ అధికారులతోసర్వే చేయించి ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకుని ఆ ప్రాంత పేదలకు పంచాలని జై భీమ్ భారత్ పార్టీ పల్నాడు జిల్లా గుంటూరు జిల్లా సమన్వయకర్త డా గోదా జాన్ పాల్ మెమొరాండమును ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా గోదా జాన్ పాల్ మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గంలో పలుమార్లు ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలతోపాటు ఎన్నో పోరాటాలు చేసిన ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడంతో జై భీమ్ భారత్ పార్టీ అధినేత జడ శ్రావణకుమార్ పిటిషనర్ కీర్తిపాటి వెంకటేశ్వర్లు వేసిన పిల్ ను వాదనలు అనంతరము మూడు నెలల వ్యవధిలో సర్వే చేయించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వ అధికారులు నేటికీ రెండు నెలలు గడుస్తున్నా రెవెన్యూ యంత్రాంగం స్పందించకపోవడం కోర్టు ధిక్కరణకు కిందకు వస్తుందని రానున్న రోజుల్లో అధికారులు స్పందించి 175 ఎకరాలు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని సెంటు భూములేని ఆ ప్రాంతంలో నిరుపేదలకు పంచాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున జై భీమ్ భారత్ పార్టీ ప్రతిపక్ష, వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు కలుపుకొని జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున పోరాటానికి పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు కలెక్టర్ గారిని కలిసిన వారిలో కీర్తిపాటి వెంకటేశ్వర్లు మాల మహానాడు వినుకొండ నియోజకవర్గం అధ్యక్షులు, జై భీమ్ భారత్ పార్టీ నాయకులు కుంభ బ్రహ్మయ్య నరసరావుపేట నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సేవా సామేల్ తదితరులు ఉన్నారు.

## టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ కరపత్రాలు పంపిణీ




పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 9 (ప్రజాపాలన ప్రతినిధి.): టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ను నిరసిస్తూ కరపత్రాలు పంపిణీ చేసిన నరసరావుపేట నియోజకవర్గం వ్యాప్తంగా 'బాబుతో నేను' అంటూ డా. చదలవాడ అరవింద బాబు కరపత్రాలు పంపిణీ. పట్టణంలో స్థానిక 09 వార్డ్లో పర్యటన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ తప్పుడు కేసుల పై గళమెత్తుదాం.. జగన్ కుట్రను ఎండగడుదాం అంటూ కరపత్రాలు పంపిణీ చేదాం అన్నారు. 92612 92612 నంబర్కు మిస్డ్కాల్ ద్వారా మద్దతు తెలపాలని డా.చ దలవాడ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజలందరూ చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిజమైన వారసుడు మాన్యశ్రీ కాన్షీరాం





కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి : బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి నిజమైన వారసుడు బహుజన సిద్ధాంతకర్త మాన్యశ్రీ కాన్షీరాం వర్ధంతి నేడు ఘనంగా నివాళులర్పించిన బహుజన్ సమాజ్ పార్టీ కర్నూలు నియోజకవర్గ నాయకులుబాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి నిజమైన వారసుడు బహుజన సిద్ధాంతకర్త లిమాన్యశ్రీ కాన్షీరాం గారి వర్ధంతి సందర్భంగాలి కర్నూలు పట్టణ బీఎస్పీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. కర్నూలు అసెంబ్లీ అధ్యక్షులు కే మధుకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బహుజన్ సమాజ్ పార్టీ కర్నూలు జిల్లా మరియు కర్నూలు నియోజకవర్గ ఇంచార్జి లిగాడి అరుణ్ కుమార్లి పాల్గొన్నారు . ఆయన మాట్లాడుతూ కాన్షిరామ్ గారి తల్లిదండ్రులు ఆయనకు వివాహం చేయాలని అనుకొని వధువు ఇంట్లో తాంబూలం కూడా తీసుకున్నారు ఈ విషయం కాన్షిరామ్ గారికి తెలియజేశారు,1965లో కాన్షిరామ్ తన తల్లిదండ్రులకు 25 పేజీల ఉత్తరం రాశారు నేను పెళ్లి చేసుకోనుఇల్లు పరివాహాన్ని పట్టించుకోను,తన బంధుమిత్రుల ఇండ్లలో జరిగే శుభకార్యాలకు హాజరుకాను నాకోసం వ్యక్తిగతంగా ఎలాంటి ఆస్తి కూడబెట్టుకోను బహుజన సమాజమే నా కుటుంబం అంబేద్కర్ గారు చేపట్టిన మహోన్నత ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడమే నా జీవిత లక్ష్యం,జపాన్ పాకిస్తాన్ కంటే అతి పెద్ద భూభాగమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి అట్టడుగు వర్గాల నుంచి వచ్చిన మహిళ కుమారి మాయావతి ని ముఖ్యమంత్రి చేసిన బహుజన వీరుడు కాన్షీరామని 2024 లో కుమారి మాయావతి ని ప్రధానమంత్రి నీ చెయ్యడమే తమ లక్ష్యం అని కర్నూలు నియోజకవర్గ ఇంచార్జి గాడి అరుణ్ కుమార్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో కర్నూల్ నగర అధ్యక్షులు షేక్ సాధిక్ అలీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లె రవికాంత్, నగర ఉపాధ్యక్షులు ఫిరోజ్ బాషా, అసెంబ్లీ ట్రెజరర్ రాజేష్, నగర ట్రెజరర్ సాల్మన్, సీనియర్ నాయకులు చంద్రమౌళి, దేవన్న, సవారన్న, కృష్ణ, రాజ్ కుమార్, కేసన్న, సుంకన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఓటర్లు జాబితా ప్రత్యేక సవరణపై సమావేశం

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 9: భీమిలి అసెంబ్లీ నియోజకవర్గం–ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ 2024 సంబంధించి భీమిలి ఆర్డిఓ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆర్డీవో భాస్కర్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి, కాంగ్రెస్, టీడీపీ, వైకాపా,జనసేన,సిపిఎం,సిపిఎం పార్టీ అధ్యక్షులు లేక ఆయా పార్టీకి సంబంధించి నియమింపబడిన వారు మంగళవారం జరగబోయే సమావేశంలో పాల్గోవాలని ఆయన కోరారు.

## కడప జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం



కడప ప్రజాపాలన ప్రతినిధి :కడప జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం. ఎర్రగుంట్ల మండలం ఎర్రగుంట్ల బైపాస్ దగ్గర ఉండే %ంజ% కళ్యాణ మండపం దగ్గర ఆటో బస్ ఢీ. ఆటో లో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. ఇందులో 2 మగవారు 2 ఆడపిల్లలు ఉన్నారు. బస్ లో వారికి ఏమీ కాలేదు.ప్రొద్దుటూరు నుండి మల్లెల కి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది.ఆటో లో 10 మంది ప్రయాణిస్తుండగా 6 గురికి తీవ్ర గాయాలు, 4 గురు అక్కడికక్కడే చనిపోయారు.. కడప నగరం ఆజాద్ నగర్ కాలనీ చెందిన వారు ఆటోలో మల్లేల పోతుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుందిమృతి చెందిన వారు మహమ్మద్ 25 , షాకీర్ 10, హసీన 25, అమీన 20...సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు... గాయపడ్డ వారిని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు....



## నితిన్ "ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్" రిలీజ్ డేట్ ఫిక్స్!




టాలీవుడ్ హీరో నితిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్. ఈ చిత్రానికి వక్కంతం వంశీ రైటర్ గా, డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు. మాచర్ల నియోజకవర్గం చిత్రం తర్వాత నితిన్ చేస్తున్న సినిమా ఇది. ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. శ్రేష్ట్ మూవీస్ ఎల్ ఎల్ పి మరియు రుచిర ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ లపై ఈ సినిమా ను నిర్మిస్తున్నారు. అయితే తాజాగా ఈ చిత్రం రిలీజ్ డేట్ పై మేకర్స్ ఒక క్లారిటీ ఇచ్చారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 8, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించారు. ఇదే విషయాన్ని ఒక సరికొత్త పోస్టర్ ద్వారా తెలిపారు. శ్రీ లీల హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రానికి హరీశ్ జయరాజ్ సంగీతాన్ని అందిస్తున్నాడు.

## సాయి ధరమ్ తేజ్ నెక్స్ట్ మూవీ టైటిల్ అదే!



ప్రమాదం నుంచి కోలుకున్న సాయి ధరమ్ తేజ్ మళ్లీ ఫుల్ ఫామ్ లోకి వచ్చాడు. అతను పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తో బ్రో అనే సినిమా కూడా చేసాడు, అది బాక్సాఫీస్ వద్ద యావరేజ్ గా ముగిసింది. తేజ్ ఇందులో ప్రధాన పాత్ర పోషించాడు. కొంత విరామం తర్వాత మళ్లీ తన కొత్త సినిమా సెట్స్‌పైకి వచ్చాడు. యాక్షన్ డ్రామా కోసం రచ్చ ఫేమ్ సంపత్ నందితో జతకట్టిన సంగతి తెలిసిందే. ఈరోజు ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, ఈ చిత్రానికి గంజాయి శంకర్ అని టైటిల్ పెట్టారు. ఇది జైలు నేపథ్యంలో ఉంటుంది. డీసెంట్ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ సినిమాలో సాయి తేజ్ రగ్డ్ లుక్ లో కనిపించనున్నాడు. సంపత్ నంది కెరీర్‌లో ముందుకి సాఫీగా సాగాలి అంటే, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద గట్టి విజయం సాధించాలి. అలాగే సాయి ధరమ్ తేజ్ కూడా ఫుల్ ఫామ్ లోకి రావడానికి మరింత వర్కౌట్ చేయాల్సి ఉంది. మరి రానున్న రోజుల్లో ఈ కాంబో ఎలా వర్క్ అవుట్ అవుతుందో చూడాలి.

## మాస్ రాజా.. చేస్తే అలాంటి బయోపిక్కే!





మాస్ మహారాజ రవితేజ తదుపరి సినిమా టైగర్ నాగేశ్వరరావు గ్రాండ్ గా విడుదల కాబోతున్న విషయం తెలిసిందే. వంశీ దర్శకత్వంలో తెరపైకి రాబోతున్న ఈ సినిమా టైగర్ నాగేశ్వరరావు జీవిత ఆధారంగా రూపొందుతోంది. ఇక ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ లో రవితేజ చాలా బిజీగా కనిపిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో భారీ గా రిలీజ్ అవుతున్న ఈ సినిమాపై అంచనాలు గట్టిగానే ఉన్నాయి. ముఖ్యంగా హిందీలో కూడా రవితేజ స్పెషల్ గా ప్రమోషన్స్ చేస్తున్నాడు. ఇప్పటికే ట్రైలర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ అందుకుంది. ఇక ఇప్పుడు అన్ని వైపుల నుంచి రవితేజ సినిమాను ప్రమోట్ చేస్తున్న విధానం కూడా హైలెట్ అవుతుంది. ఇటీవల ఏకంగా వరల్డ్ కప్ క్రికెట్ లో కూడా తన సినిమా తో ప్రమోషన్స్ చేశాడు. ఇండియా ఆస్ట్రేలియా మ్యాచ్ జరుగుతుండగా తెలుగు లో కామెంట్రీ ఇస్తూ క్రికెట్ లవర్స్ ను కూడా బాగా ఎట్రాక్ట్ చేశాడు. రవితేజకు క్రికెట్ అంటే ఎంత ఇష్టమో ఈ ప్రమోషన్స్ లో అర్థమవుతుంది. ఇక క్రికెట్ లో అవకాశం వస్తే ఎవరి బయోపిక్ లో నటిస్తారు అనే ప్రశ్నకు కూడా రవితేజ చాలా క్లియర్ గా వివరణ ఇచ్చాడు. మహమ్మద్ సిరాజ్ పైకి ఎదిగిన విధానం తనకు చాలా ఇష్టమని మధ్యలో కొంత నెమ్మదిగా అతని కెరియర్ సాగినప్పటికీ మళ్లీ బౌన్స్ బ్యాక్ అయ్యాడు అని అతని జీవితంకు సంబంధించిన అంశాలు కూడా మరొకరికి ప్రేరణగా నిలుస్తాయి అని అన్నాడు. ఇక అలాంటి పవర్ఫుల్ బౌలర్ బయోపిక్ లో నటించాలని ఉంది అన్నట్లుగా రవితేజ వివరణ ఇచ్చాడు. దీంతో అటు క్రికెట్ ఫ్యాన్స్ అలాగే రవితేజ ఫ్యాన్స్ రెండువైపులా రవితేజ క్రికెట్ ఆడితే చూడాలని కోరుకుంటున్నారు. 2011 వరల్డ్ కప్ జ్ఞాపకాలను కూడా గుర్తుచేస్తున్న రవితేజ అందులో ధోని ఆటతీరు ఎందరికో స్ఫూర్తిని ఇస్తుంది అని అలాగే విరాట్ కోహ్లీ అంటే కూడా తనకు చాలా ఇష్టం అని క్రికెట్ పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నాడు.

## బాబోయ్.. లియో లింకులతో చంపేస్తున్నారు




లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో విక్రమ్ తర్వాత రాబోతున్న సినిమా లియో. ఈ మూవీ పై మొదట్లో అయితే ఊహించని స్థాయిలో అంచనాలు పెరిగాయి. ఇక మళ్లీ చిత్ర యూనిట్ పొరపాట్ల కారణంగా మెల్లగా బజ్ తగ్గుతూ వచ్చింది. అందుకు కారణం అర్థంలేని పోస్టర్లను విడుదల చేయడమే. అందులో విజయ్ లుక్కు కూడా అంతగా ఎట్రాక్ట్ గా లేకపోవడం ట్రోల్స్ కు దారితీసింది. అంతే కాకుండా ఇటీవల వచ్చిన ట్రైలర్ పై కూడా విభిన్నమైన అభిప్రాయాలు రావడంతో నెగిటివ్ బజ్ వచ్చింది. తమిళంలో విజయ్ రేంజ్ ను బట్టి సినిమాకు మంచి కలెక్షన్స్ వస్తాయి. అందులో ఎలాంటి అనుమానం లేదు. కానీ పాన్ ఇండియా రేంజ్ లో విడుదల చేస్తున్నారు కాబట్టి మిగతా భాషల్లో మాత్రం మొదట్లో అనుకున్నంత స్థాయిలో అయితే ఓపెనింగ్స్ రాకపోవచ్చు. ఇక ఈ సినిమా కు సంబంధించిన లోకేష్ మల్టీవర్స్ లింకులపై ఎడతెరిపి లేకుండా గాసిప్స్ వైరల్ అవుతున్నాయి. లోకేష్ గత సినిమాల కథలకు లియోకు సంబంధం ఉంటుంది అనే విషయంలో ఫ్యాన్స్ చాలా రకాలుగా అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ట్రైలర్ లో కొన్ని షాట్స్ చూసి విక్రమ్ సినిమాకు లింకు ఉంది అని చెప్పేస్తున్నారు. అయితే ఇందులో కమల్ హాసన్ ప్రస్తావన కూడా ఉంటుందని ఒక టాక్ వినిపిస్తోంది. కమల్ హాసన్ ఇందులో కనిపిస్తారా లేదా అనే విషయం కంటే కూడా ఆయన వాయిస్ ఓవర్ ఒక దగ్గర ఉంటుంది అని అది సినిమాకు చాలా హైలైట్ గా ఉంటుంది అని కోలీవుడ్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఇలాంటి గాసిప్స్ ఎంత వేడెక్కుతున్నా కూడా లోకేష్ మాత్రం క్లారిటీ ఇవ్వడం లేదు. ఈ విషయంలో క్లారిటీ రావాలి అంటే సినిమా రిలీజ్ అయ్యేవరకు ఆగాల్సిందే అని అన్ని విషయాలు రిలీజ్ రోజే తెలుస్తాయని చెబుతున్నాడు. దీంతో సినిమాపై అంచనాలు మాత్రం మళ్లీ పెరిగే అవకాశం అయితే కనిపిస్తోంది. ఇక తెలుగులో మాత్రం ఈ సినిమాకు లోకేష్ ప్రెస్ మీట్ తో తప్ప మరి ఏ విధమైన ప్రమోషన్స్ చేసే అవకాశం లేనట్లుగా తెలుస్తోంది. హీరో విజయ్ సొంత భాషలోనే అంతంత మాత్రమే ప్రమోషన్ చేస్తాడు. కాబట్టి తెలుగులో ఈవెంట్ నిర్వహించిన కూడా రాకపోవచ్చు. మరి ఈ సినిమాకు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఓపెనింగ్స్ వస్తాయో చూడాలి.

## క్యాస్టింగ్ కౌచ్‌పై నటుడు షాకింగ్ కామెంట్స్




టాలీవుడ్ లో పలు చిత్రాల్లో కీలక పాత్రల్లో నటించిన సీనియర్ నటుడు అప్పాజీ అంబరీష తాజాగా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆయన తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'సినిమా పరిశ్రమలో ఆడవాళ్లకు తమ ప్రయాణంలో ఎన్నో అవమానాలు, వేధింపులు, కష్టాలు ఉంటాయి అన్నట్టు ఆయన చెప్పుకొచ్చాడు. ఈ క్రమంలో అప్పాజీ అంబరీష మాట్లాడుతూ.. 'నా కోడలికి సినిమా ఫీల్డ్ అంటే చాలా ఇష్టం ఉండేది. ఇండస్ట్రీ ఎలా ఉంటుందో ఆమెకు వివరించాను. క్యాస్టింగ్ కౌచ్ గురించి చెప్పాను. సినిమాల్లో నటించే వారి పై ఎలాంటి ఆరోపణలు వస్తాయో ఆమెకు నేను చాలా వివరంగా వివరించాను' అని అప్పాజీ అంబరీష మాట్లాడారు. ఈ క్రమంలో ఆయన ఇండస్ట్రీలో పని చేసే ఆడవాళ్లకు క్యారెక్టర్ ఉండదు అన్నట్టు, వాళ్లు పెట్టే పోస్టులకు కామెంట్లు ఎలా వస్తాయో చెప్పలేం' అన్నట్టు వ్యాఖ్యానించారు. ప్రస్తుతం అప్పాజీ అంబరీష కామెంట్స్ పై బాగా నెగిటివ్ కామెంట్స్ వినిపిస్తున్నాయి.

## కుర్రాళ్లతో సీనియర్లు కుమ్మేస్తున్నారు!



చిరంజీవి...బాలకృష్ణ.వెంకటేష్.నాగార్జున ట్రెండ్ మార్చారు. జూనియర్ హీరోలతోనూ బాక్సాఫీస్ వద్ద పోటీ పడుతున్నారు. అంతేనా! తాము సీనియర్లం..సీనియర్ మేకర్లే కావాలని కూర్చోలేదు. ట్రెండ్ ఫాలో అవుతూ..ట్రెండ్ సెట్ చేసే పనిలో ఉన్నారు. ఆ విషయంలో నటసింహ బాలయ్య మరింత మెరుగ్గా కనిపిస్తున్నారు. కొత్త వాళ్లు ఎవరు సక్సెస్ అవుతున్నారో చూసుకుని వాళ్లతో సినిమాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్లాప్ ల్లేని అనీల్ రావిపూడితో 'భగవంత్ కేసరి' చేస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో బాలయ్య థియేటర్లో అరుపులెట్టించడం ఖాయమంటున్నారు. అలాగే మెగాస్టార్ చిరంజీవి రెండేళ్ల క్రితం కొత్త వాళ్లతో సినిమాలు చేయాలని మాటల వరకూ పరిమితం చేసినా ..ఇప్పుడు ప్రాక్టికల్ గా నిరూపిస్తున్నారు. 'బింబిసార' దర్శకుడు వశిష్టతో తన 157వ సినిమాని పట్టాలెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇదో సోషియో ఫాంటసీ చిత్రంగా తెలుస్తోంది. వశిష్ట చేసింది కేవలం ఒక్క సినిమానే. ఆ సినిమా తో మేకర్ గా మంచి గుర్తింపు రావడంతో చిరు మరో ఆలోచన లేకుండా ముందుకెళ్లిపోతున్నారు. డైరెక్టర్ మారుతికి కూడా చిరు గతంలో ప్రామిస్ చేసారు. ప్రభాస్ తో మారుతి చేస్తోన్న సినిమా సక్సెస్ అయితే గనుక కాంబినేషన్ లో సినిమా పక్కా అనడంలో సందేహం లేదు. ఇక విక్టరీ వెంకటేష్ చాలా కాలం సీనియర్లు అంటూ కూర్చున్నా ఇప్పుడాయన పద్ధతి మార్చారు. కొత్త వాళ్లతోనే కొత్త తరహా కథలొస్తాయని విశ్వషిస్తున్నారు. ఈ నేపథ్యంలో 'హిట్' దర్శకుడు శైలేష్ కొలనుతో 'సైంధవ్' ని పాన్ ఇండియాలో పట్టాలెక్కించారు. ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.